సుప్రసిద్ధ ఆయుర్వేద మహౌషధ బొబ్బిలి
స్త్రీ పురుషులకు లభించును
కేటలాగు సలహా ఉచితం
సర్వ మహావ్యాధులకు
ప్రత్యేక చికిత్స
జి.వి.రెడ్డి & కం. గోపాలపురం REGD. తూ.గో.జిల్లా.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 142

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 23-8-1960 | THE ANDHRA PATRIKA - MADRAS | 6 పుటలు 7 నయాపైసలు

ఉత్తమమైన
పెంటుజ్ మాల్
(తెల్లో నా లేకుండా)
1. తీవ్రతను త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట, పోటువుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు :
దాదా & కంపెనీ
పోస్టు బాక్సు 181
(ఆంధ్ర) విజయవాడ - 1.

రాష్ట్రచర్చలలో మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి తేరాదని కామరాజ్ సలహా

సంజీవయ్య అభిప్రాయంతో మద్రాసు ముఖ్యమంత్రి ఏకీభావం

వివాదాన్ని ఎన్నికలసంఘానికిమాత్రమే పరిమితం చేయాలని నిర్ణయం

ఆరుస్థానాలు ఇచ్చితీరాలని ప్రతికూల వర్గం పట్టుదల: పీలేదని అల్లూరి వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 22: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణప్రసక్తి అనవసరమని, ఇప్పటిమంత్రివర్గంలో అన్నివర్గాలవారికి ప్రాతినిధ్యం ఉన్నదని, తాము అన్నివర్గాలకు అతీతముగానే వ్యవహరిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాజీకుదర్చడానికి వచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్‌కు చెప్పినటు తెలిసింది.

సంజీవయ్య అభిప్రాయంతో ఏకీభవిస్తూ సామరస్య సాధనా సంప్రదింపులలో మంత్రివర్గ మార్పులుగాని, చేర్పులుగాని ప్రస్తావన రాకూడదని మంత్రివర్గ వ్యవహారాలు ముఖ్యమంత్రి ఇష్టాయిష్టాలకు సంబంధించి వుంటాయని శ్రీ కామరాజు తమ సమాలోచనలలో స్పష్టం చేసినట్లు రూఢిగా తెలుస్తోంది.

శ్రీ కామరాజనాడార్ ముప్పుందు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజాగారలతో ఒక గంటసేపు సమాలోచనలు జరిపారు. అనంతరం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మున్నగు వారితో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి శ్రీ నాడార్‌ను చూసి ఆంధ్ర కాంగ్రెసు వర్గాలలో ఏదో ఒక రీతిని ఐకమత్యాన్ని సాధించవలసి వుంటుందని, అది ఉభయ వర్గాల ముఖాముఖి చర్చలవల్లగాని, లేక మధ్యవర్తులవల్లగాని పరిష్కారము కావలసి వుంటుందని చెప్పారు. కక్షలు సాధించుకొనే పద్ధతిఅయితే మొత్తము సంస్థకే మొప్పం వస్తుందనికూడా ఆయన చెప్పారు.

అల్లూరి సత్యనారాయణరాజు, రాజీ అన్నట్లయితే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునివర్గానికి ఆరుస్థానాలు, ప్రత్యర్థి వర్గానికి మూడుస్థానాలు ఇవ్వవలసి వుంటుందని నాడార్‌కు తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో అత్యధిక సంఖ్యాకులు తమను బలపరుస్తున్నారు కాబట్టి ఎన్నికలసంఘంలో ఆరుస్థానాలు తమకు ఇవ్వవలసివుంటుందని అప్పుడే రాజీ సాధ్యమవుతుందని ప్రత్యర్థి వర్గం తరఫున శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వర్గాలలో సామరస్యాన్ని సాధించడానికి అధిష్ఠాన వర్గముచేత పంపబడిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఇవాళ మధ్యాహ్నం 1-80 కు మద్రాసునుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో వారు దిగటంతోటే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య

(5 వ పేజీ చూడుడు)

థాయ్‌బియ్యం దిగుమతి

అవసరమైతే ధనాన్ని చెల్లిస్తామని శ్రీ పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22: "థాయ్‌లాండ్ భారతదేశానికి దిగుమతి చేసిన 25,000 టన్నుల బియ్యానికి అవసరమైతే పైట్లింగులలో పైకొన్ని తిరిగి చెల్లించగలం" అని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు రాజ్యసభలో ప్రకటించారు. "ఇరుగు పొరుగు సంబంధాలను మంచిగా నిలబెట్టుకునే నిమిత్తం" థాయ్‌లాండ్ ఈ బియ్యాన్ని పంపించింది, అని శ్రీ పాటిల్ అన్నారు.

దీనికిముందు మాట్లాడుతూ ఉప మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ భారత థాయ్ ప్రభుత్వాల ముఖ్య సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పారు. 'ఇదివరకు థాయ్ లాండ్ బియ్యం ధర ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కూడా చాలా పోటీగాఉంది' అని శ్రీ థామస్ అన్నారు.

ఢిల్లీలోని థాయ్‌లాండ్ రాయబార కార్యాలయం ఇదివరలో చేసిన ఒక వార్తా ప్రకటన విషయం గురించి ప్రస్తావించగా శ్రీ పాటిల్ రాజకీయ వర్గాలు కూడా ఒక్కొక్కప్పుడు పొరబడవచ్చునని, అంతమాత్రాన భారతప్రభుత్వాన్ని కూడా అవిధంగానే చేయమనికూడదని సమాధానం చెప్పారు.

1962 ఎన్నికలకు జనసంఘం సన్నాహం

జంటనగరాలలో ఐదు స్థానాలు సాధించేందుకు యత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: 1962 సాధారణ ఎన్నికలలో జంటనగరాలనుండి రాష్ట్ర శాసనసభకు కనీసం అయిదు స్థానాలను గెల్చుకొనుటకు కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ జనసంఘం నిశ్చయించింది.

దేశం మొత్తంమీద 250 పార్లమెంటు స్థానాలకు మరో అన్ని రాష్ట్ర శాసనసభలో స్థానాలకు జనసంఘం పోటీచేయదలచింది.

త్వరలోనే ఇక్కడ జరుగనున్న జనసంఘం జాతీయ మండలి సమావేశంలో పోటీ చేయదలచిన నియోజకవర్గాలు, అభ్యర్థులుగూర్చి పరిశీలించనున్నారు.

మునిసిపలు ఎన్నికల అనంతరం జంటనగరాలలో 8 వేలమంది జనసంఘం సభ్యులుగా చేరినట్లు ఒకరు తెలియజేశారు. ఈలోగా మండల సంఘాలకు ఎన్నికలు జరుగుతాయి.

డాక్టరు చెన్నారెడ్డికి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వం

హైదరాబాద్, ఆగస్టు 22: డాక్టరు యం. చెన్నారెడ్డి చేవెళ్ల నియోజకవర్గమునుండి శ్రీ బి. రామచంద్రారెడ్డి స్థానే ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసుకు జరిగిన ఎన్నికలలో శ్రీ జె. రాధాకృష్ణ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగనూ, శ్రీ పి. రామకృష్ణారావు, శ్రీ జి. అంజయ్యరెడ్డిని కార్యదర్శులుగనూ ఎన్నుకున్నారు.

దొంగనోట్లు కేసు

14 మంది నిందితులకూ మరొక 15 రోజుల నిర్బంధం

కోయంబత్తూరు, ఆగస్టు 22: దొంగనోట్ల కేసు సందర్భంలో అరెస్టు కాబడిన జి. కృష్ణన్ ఇంకా 13 గురిని మరో 15 రోజులపాటు నిర్బంధంలో ఉంచవలసిందని నగర సబ్-మేజస్ట్రేట్ నేడు ఉత్తర్వు చేశారు.

అసలు నిందితుని కనుగొనేందుకుగాను "సర్టింపు పెరేడ్" జరుగవచ్చునని మరికొన్ని పత్రాలను స్వాధీనంచేసుకోవలసి వున్నదని, పారిపోయిన ఇంకో ఇద్దరిని పట్టుకోవాల్సి ఉన్నదని పోలీసులు చెప్పారు. దొంగనోట్ల తనిఖీ నిమిత్తం బాసికోకు వెళ్లినాయని వాటి ఫలితాలకు ఎదురుచూస్తున్నామని పోలీసులు అన్నారు. ఆగస్టు 8-వ తేదీనుండి నుండి ఇంతవరకు మద్రాసు, కేరళ రాష్ట్రాలలో మొత్తం 26 మంది పాతులను పోలీసులు విచారించారు.

ఈ పరిస్థితుల్లో నిందితులను విడుదల చేయలేమని మాజిస్ట్రేటు స్పష్టంచేశారు.

మొత్తం 14 మంది నిందితులను కోర్టుకు తీసుకువచ్చారు.

కరాచీ, ఆగస్టు 20: కాంగోలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ దూతగా నియమితులైన శ్రీ రాజేశ్వరదయాళ్ (కరాచీలో భారత హైకమిషనర్) సెప్టెంబర్ ఎనిమిదవ తేదీన యిక్కడనుంచి న్యూయార్క్‌కు బయలు దేరగలరని గత రాత్రి యిక్కడ తెలియవచ్చింది. అక్కడనుంచి ఆయన కాంగోకు బయలుదేరి వెడతారు.

కొత్త అతిక్రమణపై నెహ్రూ అధిక్షేపణకు చైనా జవాబేలేదు!

కాంగోలో హామర్షెల్డ్ చర్యలకు భద్రతామండలి సమర్థన

సంప్రదింపుల సంఘం ఏర్పాటుకు కార్యదర్శి సమ్మతి: శాంతిస్థాపనకు కాంగో ప్రణాళిక

న్యూయార్క్, ఆగస్టు 22: కాంగోలో సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ ఇంతవరకూ తీసుకున్న చర్యలను భద్రతామండలి సమర్థించింది.

కాంగోలో మండలి తీర్మానాల అమలుకు ఒక పరిశీలక బృందాన్ని నియమించాలని కోరుతూ రష్యా ప్రతినిధి తీర్మానాన్ని ప్రతిపాదించారుకాని తగినంత మద్దతు లభించనందున ఆఖరు క్షణంలో ఉపసంహరించుకున్నారు.

తమనేతలో శాంతి స్థాపనకు తోడ్పడగల మట్టుంత్ర ప్రణాళికను కాంగో ఉపప్రధాని శ్రీ గిజెంగా మండలికి సమర్పించారు. కాంగోలో సమితి కార్యకలాపాల నిర్వహణలో కాంగో ప్రభుత్వం మాటకు ఎక్కువ విలువ ఇవ్వాలని ఈ కార్యకలాపాల పరిశీలనకు తటస్థ ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతినిధులతో ఒక బృందాన్ని నియమించాలని కాంగో ప్రతినిధి మండలిని కోరారు.

కాంగోనుండి కెనడియన్ సేనలు వైదొలగాలని, దురాక్రమణదారులు ఆ దేశంనుంచి నిష్క్రమించకపోతే, శాంతిని కాంక్షించే దేశాలు తగిన చర్య తీసుకోవలసివస్తుందని రష్యా హెచ్చరించింది.

కాంగోలో ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన జరగగల కార్యక్రమాలలో తమ మాటకు మరింత విలువ ఇవ్వాలని, ఆసియా, ఆఫ్రికా తటస్థ దేశాలతో పరిశీలక సంఘాన్ని ఏర్పాటుచేయాలని కాంగో ప్రభుత్వం నిన్న భద్రతామండలిని అభ్యర్థించింది.

నిన్న జరిగిన మండలి సమావేశంలో కాంగో ఉపప్రధాని శ్రీ ఆంటోయనీ గీజెంగా మట్టుంత్ర ప్రణాళిక కొన్నిటిని ప్రతిపాదించారు.

ఆదివారంనాడు భద్రతామండలి సమావేశం కావడం అసాధారణం.

కాంగో ప్రధాని శ్రీ లుమంబాకు, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డుకు మధ్య తీవ్రవిభేదాలు ఏర్పడిన కారణంగా ఈ సమావేశం ఏర్పాటయినది. కటంగాను అణచివేయటానికి సమితి సేనలను వినియోగించాలని శ్రీ లుమంబా కోరగా అది సాగదని శ్రీ హామర్ షెల్డు స్పష్టంగా చెప్పివేసిన సంగతి పాఠకులకు విదితమే.

సలహాసంఘ నియామకం: శ్రీ హామర్‌షెల్డ్ వివరణ

సమావేశ ప్రారంభంలో శ్రీ హామర్ షెల్డు ప్రసంగిస్తూ కాంగోలో శాంతి స్థాపనకై బలాలు పంపిన దేశాల ప్రతినిధులతో సలహా సంఘ మొకదానిని ఏర్పాటు చెయ్యవలెనని తలపోస్తున్నానని, ఈ సంఘం పశ్చిమ ఆసియాలో సమితి దళాల సలహా సంఘంవలె పని చెయ్యగలదని చెప్పారు.

ఇందుకు కాంగో ఒప్పుకొనవచ్చునని ఆఫ్రికన్ వర్గాలు కొన్ని పేర్కొన్నవి.

తాను తీసుకొన్న చర్యలు భద్రతామండలి ఆదేశానికి పూర్తిగా అనుగుణంగా వున్నవని, మండలి తీర్మానంలో స్పష్టంగావున్న అంశాలకు విరణ అనవసరంకాబట్టి తాను కోరివుండలేదని శ్రీ హామర్ షెల్డు చెప్పారు.

శ్రీ లుమంబా అభిప్రాయాలను సోవియెట్ యూనియన్ బలపరచడం గురించి ఆయన ప్రస్తావించి మండలి తీర్మానంపై పరిణామ వ్యాఖ్యను ఎవరైనా చెప్పగలరా? అని సవాలు చేశారు.

తన చర్యలపై లుమంబా చేసిన వ్యాఖ్యలు వైమమ్యాలను, రాజకీయ ప్రయోజనంకోసం వైరాన్ని పెంచేవిగా వున్నవంటూ కాంగో ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొనకపోయినట్లయితే సమితి తన చర్యలను పునః పరిశీలించవలెనని తాను కోరవలసి వుంటుందని హెచ్చరించారు.

జాతి, వర్ణ విచక్షణకు అతీతులై సమితిలో సమస్త రాజ్యాలు విశ్వాసం

(4 వ పేజీ చూడుడు)

'పెరిగిన జాతీయ ఆదాయం ఏమైనట్లు?'

పరిశీలన సంఘం అవసరమని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ ఆగస్టు 22: ప్రణాళికాభివృద్ధి కృషి ఫలితంగా పెరిగిన జాతీయ ఆదాయం ఏమైపోయిందీ పరిశీలించడానికి నిపుణులతో ఒకసంఘాన్ని వేస్తే బాగుంటుందని ప్రధాన మంత్రి నెహ్రూ ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ఇటువంటి సంఘాన్ని నియమించి ఈ సంగతి తుల్లంగా పరిశీలించేట్లు, చేస్తే ఈ సభవారు సంతోషిస్తారనుకుంటా అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇలా పెరిగిన జాతీయ ఆదాయం ఏదో కొందరికే చేరకుండాచూడాలి. నూటికి ఏ బిడు, పది మందికి మాత్రమే లాభించి, జాతీయ ఆదాయాభివృద్ధి వల్ల, తతిమ్మా 90 వంతుల జనానికి లాభంలేకుండా పోవడం మంచిపనికాదు" అని ప్రధానమంత్రి అన్నారు.

రాష్ట్రంలో అనావృష్టిస్థితి

నివేదిక పంపాల్సిందిగా కలెక్టర్లకు ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: రాష్ట్రంలోని అనావృష్టి స్థితిమూలా ఏర్పడిన పరిస్థితిని వివరించుతూ సమగ్రమైన నివేదికలను ప్రభుత్వానికి పంపించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు మా ప్రతినిధితో అన్నారు.

కలెక్టర్లనుండి ఈ నివేదికలు వచ్చిన తరువాత తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వము పరిశీలిస్తుందనికూడా ఆయన చెప్పారు.

ఇక మానవుని అంతరిక్ష యాత్రకు మార్గం నిరాటంకం

రష్యన్ రోదసీనౌక ప్రయోగ ఉపసంహారం అద్భుత విజయమని అమెరికా జోహార్లు

లండన్, ఆగస్టు 21: రోదసి నౌక క్షేమంగా భూమికి తిరిగి చేరుకోవటాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు హర్షించారు. ఇక మానవుడు రోదసీ మండలానికి నిరభ్యంతరంగా ప్రయాణం చేయడానికి ఇది మార్గం సుగమం చేసిందన్న ఆశ వెల్లడించారు.

స్టెర్న్‌బర్గ్‌లోని ప్రభుత్వ నక్షత్ర శాల శాస్త్రవిజ్ఞాన విభాగ కార్యదర్శి శ్రీ విక్టర్ బేబిడన్ నేడు మాస్కో రేడియోలో ప్రసంగిస్తూ రోదసినుంచి సురక్షితంగా తిరిగిరావటంతో పూహించటానికి కష్టమైన అనేక క్లిష్ట అవకాశాలు కలిగిన వన్నారు.

రోదసి నౌకలో మానవుడు మామూలుగా జీవించడానికి అన్ని సౌకర్యాలు కలవని ప్రొఫెసర్ వారి నోవ తెలిపారు. నౌకలో ప్రయాణించి పక్కలు స్ట్రెల్కా, బెల్కా, చెప్పుకోదగిన ధైర్యంచేసి మానవుడు రోదసిని జయించడానికి ప్రోత్సాహం ఇచ్చాయని చెప్పారు.

రోదసి నౌక పునరాగమన సాన్నిహిత్యాన్ని నేడు మొదటిపుటలో ప్రముఖంగా ప్రకటించింది.

[వచ్చే ఏడాది ప్రారంభంలో రోదసి మండలానికి మానవుని పంపి తిరిగి క్షేమంగా రప్పించే ప్రయత్నాన్ని సోవియట్ చేయవచ్చని ప్రముఖ జాపనీస్ శాస్త్రజ్ఞుడు శ్రీ యోషియాకి నకాటా టోకియోలో చెప్పారు.]

సోవియట్ చేసిన తాజా ప్రయోగం మానవుని రోదసిలోకి పంపటానికి చేసే ప్రయత్నాలలో అత్యద్భుతమైనదని వాషింగ్టన్‌లోని రాజకీయ వర్తులు, పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ ప్రయోగం ఫలితాలపట్ల ఆశక్తికలదని రోదసి విషయాలు, వైమానిక విషయాలు చూసే అమెరికా జాతీయసంస్థ ప్రకటించింది. ఈ సంస్థ సోవియట్ రోదసీ నౌక అన్వేషణకై ప్రయత్నించింది. నిన్న ఆ ఉపగ్రహం ఉనికిని మేరీ ల్యాండ్ సమీపంలో కనిపెట్టింది. ట్రాన్స్ మిటర్ సంకేతాలు విన్నది.

ఇది ఇలా వుండగా నిన్న పసిఫిక్‌పై వాయువ్యార్గంలో డిస్కవరర్ 14 జారవిడిచిన లోహం మందపాన్ని సన్నీ జేల్ వద్దగల లేబరేటరీలో పరీక్షిస్తారని ప్రకటన జరిగింది. మరో 8 వారాలలో ఇంకో ఉపగ్రహాన్ని వదలేందుకు ప్రయత్నిస్తున్నట్లు శ్రీ ఫ్రెడ్ గ్రీన్ లాక్ హీడ్ చెప్పారు. అందులో జంతువు లుండవని తెలియజేశారు. తర్వాత వాటిలో వుంటాయన్నారు.

రోదసీలోకి వెళ్ళి తిరిగి రాగలిగిన రష్యన్ పక్కలు లోహమందపరుచుంచి బయటపడగానే మామూలుగా లోక ఆడినూ తిరిగాయని టాస్ నేడు ప్రకటించింది. పక్కలు, తుంతులు, ఈగలు, పెంకెలు అన్నీ మంచి స్థితిలోనే వున్నవట. ఇవి 300 మైళ్ళ యెత్తుపై ప్రయాణించి వచ్చాయి. క్రిందకు దిగిరాగానే అన్నీ అతి ఆతురతతో ఆహారం తీసుకోవటం ప్రారంభించాయి. పక్కలను మాస్కో పంపారు. అక్కడ స్నానం చేయించి పరీక్షలు చేయిస్తారు.

ఈగలు గాలి పొరలో రోదసికి ప్రయాణించాయట. ఈ నౌకలోనే రోదసికి వెళ్ళివచ్చిన ఒక పెంకె మామూలుగా వికసిస్తున్నది కూడా.

భాయీ సాబ్

"కలలే వెలివైనవదానివే! పాడుగిన్నటి అమ్మాయికి అల్లికలే గాకుండా, వంటచేయడం కూడా నేర్పుతున్నాను సుమా!"

25 వ తేదీన విద్యార్థుల సమ్మె

తెలంగాణా హైస్కూల్ విద్యార్థి సమితి పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: కొన్ని కోర్కెలను సాధించుకునే నిమిత్తము ఆగస్టు 25 వ తేదీన సమ్మె చేయవలసిందిగా తెలంగాణా హైస్కూల్ విద్యార్థి సమితి విద్యార్థులను కోరింది.

విద్యార్థి సమితులను రద్దుచేసి విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేయటం ప్రధానోపాధ్యాయులకు విశేషాధికారాలు ఇవ్వటం అన్యాయం అని విద్యార్థి కిడలేటన్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణారెడ్డి ఒక ప్రకటన చేశారు.

బారత భూభాగాలు చైనావిగా చూపుతూ రష్యా చిత్రపటాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: రష్యన్ అట్లాసులో భారత భూభాగం సరిహద్దు రేఖలు తప్పుగా గీచిన విషయం నేడు లోక్‌సభలో ప్రస్తావించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. సి. శుక్లా దీని ప్రస్తావిస్తూ భారతప్రభుత్వం తెలిపిన అభ్యంతరాలకు రష్యా సమాధాన మిచ్చిందా? అని ప్రధాన మంత్రిని అడిగారు.

[భారత భూభాగంలో పెద్ద పెద్ద ఖండాలు కొన్ని చైనాలో అంతర్భాగంగా ఈఅట్లాసులో పేర్కొన్నారు. ఇది 1955 లో ముద్రించారు.]

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీసాబత్ అలీఖాన్ ప్రధాని తరపున సమాధాన మిస్తూ సోవియట్ ప్రభుత్వం ఈఅభ్యంతరం గురించి మాకు తెలియచేస్తామని హామీనిచ్చిందని అది పురస్కరించుకుని కొన్నాళ్ళయాక తిరిగి ఈ విషయమై గుర్తు చేశామని, కాని సమాధానం రాలేదని చెప్పారు.

ఇలా ప్రచురించటంవల్ల సోవియట్ ఈ విషయంలో చైనాపక్షం వహించుతోందని రష్యాకు చెప్పటం జరిగిందా? అని శ్రీ శుక్లా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ కలగ కేసుకుంటూ సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇవ్వబడిందనీ, రష్యా ఈ విషయమై చూస్తామని హామీనిచ్చిందనీ చెప్పారు. పైగా ఈ చేపటం 1955 లో ప్రచురించారని, అప్పటికి సరిహద్దు తగాదాలు ఒకస్పష్టమైన రూపం ధరించివుండలేదనీ చెప్పారు. చేపటాలు రోజురోజు ముద్రించరనికూడా గుర్తించాల్సిందిగా కోరారు.

చేపటాలు తయారుచేసే సోవియట్ భారతనిపుణులు ఈలోపంసరిదిద్దడానికి పరస్పరసంప్రతింపులు సాగించారా? అని శ్రీ కింఆల్వా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: ఇది ఆ చేపటాలు గీచేవారి పని కాదు. ఇది రాజకీయమైనది. రాయబారులు చూడాల్సిన విషయం.

శ్రీ హేంబారుబా: రష్యన్ అట్లాస్ ఇంచుమించు చైనా వాదనను బలపరచేటట్లుగానే వున్నదా?

శ్రీ నెహ్రూ: పూర్తిగా కాదు, కొద్దిగా అలాగేవుంటుంది.

అస్సాం వ్యవహారాల్లో కేంద్ర జోక్యం కోరలేదని రాయ్

షిల్లాంగ్, ఆగస్టు 21: అస్సాంకు 8వ అధికరణాన్ని తర్జుమాచేయవలసిందిగా కేంద్రాన్ని తాను ఏ విధంగాను కోరిఉండలేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విమలా ప్రసాద్ చాలిహాకు తెలియజేశారు.

అస్సాం ప్రభుత్వ వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకోవచ్చునని పుకారు టంతో కలకత్తా దినపత్రిక ఒకటి నిన్న ఒక వార్త ప్రకటించినమీదట డాక్టర్ రాయ్ ఈ ప్రకటన చేశారు.

కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లు

ఎర్నాకులం, ఆగస్టు 21: కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లును రాష్ట్రపతి సూచనల దృష్ట్యా పరిశీలించి నివేదిక అందచేయటానికి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఇవ్వాళ ఒక ఉపసంఘాన్ని నియమించింది.

సెప్టెంబరు 5 వ తేదీలోగా యీ నివేదిక అందగలదని అనుకొంటున్నారు. ఆ మర్నాడు మళ్లీ తిరువనంతపురంలో ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం జరుగుతుంది.

శ్రీ విజయగోపాల యాత్రా స్పెషల్, ఇంజరం

సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర

22-9-1960 తేదీని పగలు 12 గంటలకు రాజమండ్రినుంచి మా స్పెషల్ బయలుదేరును. 35 క్షేత్రములు. 42 రోజులు. మైసూరు, బెంగుళూరు, గోకర్ణం, శ్రీశైలం, రామేశ్వరం, కన్యాకుమారి, తిరుపతి వగైరా క్షేత్రములలో 8 వ తరగతి టిక్కట్టు 2 పూటలు భోజనంతో సహా రు. 195లు. డబ్బులు సీటు రు. 275. కావలసినవారు టిక్కట్టు 1 టికి రు. 30 టు అడ్వాన్సు మనియార్డరు ద్వారాగాని, స్వయంగాగాని పంపించి మీ సీటు రిజర్వు చేసుకోవలెను.

అర్థనాజరు: పాలంకి నరసింహశాస్త్రి, ఇంజరం, కోకినాడ తాలూకా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ - ఆంధ్రప్రాంతములో ఎక్సుటెన్షన్ ఆఫీసర్ల (ఇండస్ట్రీస్) రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్రజిల్లాలో నివసించు అభ్యర్థులనుండి అనగా కోస్తా మరియు రాయలసీమ జిల్లాలవారినుండి 1960 సెప్టెంబరు 20 తేదీలోగా ఎక్సుటెన్షన్ ఆఫీసర్ల (ఇండస్ట్రీస్) ఉద్యోగములు 6 టికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు ప్రస్తుతానికి తాత్కాలికములు.

అర్హతలు గల అభ్యర్థులు లభించేయెడల పెరేక్షనులు యీ క్రింది వివరముల ప్రకారము జరుగును.

పోటీ పరీక్ష ద్వారా	...	3
పనుకబడిన తరగతులు	...	2
నిమ్నకులములు, నిమ్నజాతులు	...	1
		6

పెడ్యూల్డు కులములు, పెడ్యూల్డు తెగలవారు లేక వెనుకబడిన తరగతుల జనములలో అర్హతలు గల తగిన అభ్యర్థులు తగినంతమంది లభింపకున్న యెడల, కష్టపడిన ఖాళీలకు "పోటీ పరీక్ష"కు హాజరయ్యే యితర వర్గముల వారినుండి యున్నతోపిడి భర్తీ చేయబడును.

"పోటీ పరీక్ష" ద్వారా భర్తీ చేయబడు ఉద్యోగములకు నిమ్నజాతులు, నిమ్న తెగలవారున్నూ, వెనుకబడిన తరగతుల అభ్యర్థులు హూడా అర్హులు గానే, యోగ్యత ప్రాధాన్యముగా యెన్నుకొనబడే యీ ఖాళీలకు పై వర్గములవారు హూడా పోటీచేసి సాగవచ్చును. యిందువలన వారికి కేటాయింపబడిన ఖాళీల సంఖ్య యేమాత్రము తగ్గింపబడదు.

అర్హతలు: ఎల్. ఎం. ఇ. అర్హతగల అభ్యర్థులే దరఖాస్తు చేయవలెను.

వయస్సు: 1-7-1960 తేదీ నాటికి 20 యేండ్లు నిండ యుండవలెను. కాని అది నాటికి 25 యేండ్లు నిండియుండరాదు.

షరతులు & నిబంధనలు:

1. ప్రభుత్వము నిర్ణయించే పరీక్షా కేంద్రములలో అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూలకు హాజరు కావలెను.

2. ఎన్నుకొనబడిన అభ్యర్థులు మొట్టమొదట 4 నెలలకాలము ప్రాంతీయ లఘుపరిశ్రమల సేవా సంస్థలకు చెందిన యేదైన ఒక లఘుపరిశ్రమల కేంద్రములలో శిక్షణ పొంది, అటుపైన భారతప్రభుత్వముచే యేర్పరుచుకొనబడు ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయాలలో జేనియంటెస్ 3 నెలల కాలము ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలందుహూడా శిక్షణ పొందవలెను.

3. ఎన్నుకొనబడిన అభ్యర్థులు జిల్లాలందు కనీసము 3 నెలలు ఫీల్డు ట్రేయినింగు పొందుటకు పంపబడుదురు. ఫీల్డు ట్రేయినింగు పొందిన తరువాత ఒక కోర్సుకాలము ఇంటిగ్రేటెడ్ కోర్సులో శిక్షణ పొందుటకు పంపబడుదురు. ఒక్కొక్క అభ్యర్థికి కోర్సులందు ఫీల్డు శిక్షణ పొందునప్పుడు నెలకు రు 100 లు మాత్రము అలవెన్సులు లేకుండా యివ్వబడును. ఇదే మొత్తము అటుపైన ఒక కోర్సుకాలము ఇంటిగ్రేటెడ్ కోర్సులో శిక్షణ పొందునప్పుడుహూడా యివ్వబడును. శిక్షణ విజయవంతముగా పూర్తి అయిన తరువాత వారు ప్రొబేషన్‌లో ఎక్సటెన్షన్ (ఇండస్ట్రీస్) ఆఫీసర్లుగా రు. 120-5-150-7½-210-10-250 నెలజీతమిచ్చి, జిల్లాలలో ఖాళీ వచ్చేకొద్దీ నియమింపబడుదురు.

4. ఎన్నుకొనబడిన అభ్యర్థులు కనీసము 3 యేండ్లకాలము పనిచేయగలమని ప్రభుత్వమునకు తమ శక్తిని పూర్తిగానే పొందు వ్రాసి యివ్వవలెను. వారు కాంట్రాక్టులోని యితర షరతులకుహూడా అంగీకరింపవలెను.

5. దరఖాస్తును అభ్యర్థి యొక్క స్వంత దస్తూరిలో యీ క్రింద తెలిపిన వివరములతో, యీ క్రింద వివరించిన నిర్ణయించిన ఫారం రూపములో, దాఖ్లీ చేయుటకు తంపవలెను.

ఇండస్ట్రీస్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ల ఉద్యోగములకు దరఖాస్తులు

1. పూర్తి పేరు
2. తండ్రి పేరు లేక భర్త పేరు
3. ప్రస్తుత అడ్రసు
4. శాశ్వతమైన అడ్రసు
5. వయస్సు, పుట్టిన తేదీ, స్థలము
6. అభ్యర్థి చెందిన కులము (పెడ్యూల్డు కులము, పెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన తరగతి.)
7. అభ్యర్థి చదువుకొనిన పాఠశాలలు, కాలేజీలు, వగైరా వివరముల తేలుపు విజ్ఞాపనలు.

పాఠశాల లేక కళాశాల పేరు, పూర్తి అడ్రసు	ప్రవేశించిన తేదీ	చదివిన తేదీ	ఉత్తీర్ణులైన పరీక్షలు (ప్రధాన పట్టులు)	పొందిన డివిజన్
...	...	...	...	...

8. గత రయేండ్లలో అభ్యర్థి ఒక యేడాదికంటే అదనముగానున్న అడ్రసు.

తేదీ నుండి	తేదీ వరకు	నివాసపు పూర్తి అడ్రసు
...	...	...

9. లోగడ ఉద్యోగములుచేసి యుండినచో, ఆ వివరములు.

చేసిన ఉద్యోగము హోదా లేక పని వివరము	ఉద్యోగ కాలము తేదీనుండి-తేదీవరకు	పనిచేసిన ఆఫీసు, శాఖ, లేక సంస్థయొక్క పూర్తి అడ్రసు
...	...	...

10. ఖాదీ, గ్రామ, లఘుపరిశ్రమలయందు లోగడ అనుభవము కలిగియున్నచో ఆ వివరములు

11. తెలంగాణా నెంబరు....., తేదీ.....

ఫీజు క్రింద రు. 10 ప్రభుత్వ ఖజానాలో జేనియంటైనను, లేక స్టేటు బ్యాంకునందైనను "XXXII "ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్-(ఎ)-ఇండస్ట్రీస్" ఖాతాకు జమకట్టి చలాను పొందవలెను. మనియార్డరుద్వారా సొమ్ము కట్టినట్లు దాఖలాలు తెలుపుటకు పదరుచులాను దరఖాస్తునకు జతపర్చవలెను. వెనుకబడిన తరగతులవారు, పెడ్యూల్డు కులములు పెడ్యూల్డు తెగలకు చెందినవారు ఫీజుకట్టనక్కరలేదు. ఈ ప్రత్యేక తరగతులకు చెందినట్లు తెలుపుకొను అభ్యర్థులు, స్వతంత్ర అధికారముగల డిప్యూటీ తహశీల్దారు లేక తహశీల్దారు యిచ్చు ధృవీకరణ సర్టిఫికేట్ దాఖలు పరచవలెను. ఇదేవిధముగా పెడ్యూల్డు కులములకు, లేక పెడ్యూల్డు జాతులకు చెందినట్లు ఒక సర్టిఫికేటు పొందవలెను. (సర్టిఫికేటు ఇచ్చే అధికారిపూర్తి హోదా, ఆఫీసు అడ్రసు తెలుపవలెను. ఆఫీసు సీలుకూడా వుండవలెను.) దరఖాస్తును "అసిస్టెంటు డైరక్టరేటు గవర్నమెంటు, ప్లానింగ్ అండ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-22," వారికి పంపవలెను.

అభ్యర్థి కలవలసిన "ఎక్సటెన్షన్ ఆఫీసర్ ఇండస్ట్రీస్‌కు) దరఖాస్తు" అని వ్రాసి పంపుకొనవలెను. ఈ దరఖాస్తులను, రిజిస్టరు పోస్టులో 'తిరుగు రసీదు' వచ్చేట్లుగా, 1960 సెప్టెంబరు 20 తేదీలోగా చేరేట్లు పంపవలెను. దరఖాస్తు పంట, అభ్యర్థుల డిగ్రీ, వయస్సు మార్కు విద్యార్హతలకు సర్టిఫికేటులు అటెస్ట్ చేయబడిన అర్హతా పత్రములు కాపీలే పంపవలెను. పైన తెలిపిన వివరములు అసంపూర్తిగానైతే దరఖాస్తులు పంటనే నిరాకరింపబడును.

వి. వి. ఆర్. విఠల్,
ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ.

శ్రీరంగం

ఒలింపిక్ పోటీలలో అమెచూరిజమ్ రక్షణ

బ్రండేజ్ ఉద్బోధ: రోమ్‌లో అంతర్జాతీయ సంఘ సభ

రోమ్, ఆగస్టు 21: అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం 57-వ సర్వ ప్రతినిధిసభ నిన్న నిర్మాణ ప్రారంభమైంది. అధ్యక్షుడు శ్రీ అవేరీ బ్రండేజ్ ప్రసంగిస్తూ ఒలింపిక్ క్రీడోత్సవం వృత్తి వ్యాపారాల ధోరణిలో సాగరాదని, అమెచూర్ లక్ష్యమే అనగా క్రీడా వైభవాన్ని పెంపొందించడానికి నిస్వార్థంగా కృషి చెయ్యాలనే నల్లక్ష్యమే భాసించాలని వక్కాణించారు.

"ఒలింపిక్ క్రీడోత్సవం దేశాలయాన్ని పోలివుండాలా, సర్కసును పోలివుండాలా? అన్న విషయాన్ని మనం నిర్ణయించుకోవాలి" అని అమెరికన్ ప్రముఖుడు శ్రీ అవేరీ బ్రండేజ్ అన్నారు.

ప్లాజో డే కాంగ్రెస్ భవనంలో యీ మహాసభకు ఇటలీ అధ్యక్షుడు శ్రీ గ్రోంచి ప్రారంభోత్సవం చేశారు.

మేయర్ శ్రీ ఉర్బాసోరియా సిటీ ప్రతినిధులకు స్వాగతం చెబుతూ రోమ్‌లో 17 వ ఒలింపిక్ క్రీడోత్సవం నిర్వహించేందుకు పిదు సంవత్సరాల నిర్విరామకృషి జరిపారన్నారు.

అనంతరం అధ్యక్షుడు శ్రీ బ్రండేజ్ ప్రసంగిస్తూ ఒలింపిక్ క్రీడా నిర్వాహకుల కృషిని మిక్కిలి ప్రశంసించారు. వాటికి సమాలాలు రచించిన ఇంజనీర్ శ్రీ నార్వినా ప్రపంచంలో చిరస్మరణీయ వాస్తు శాస్త్రజ్ఞులలో పోల్చారు.

ఒలింపిక్ పోటీలను నిరాడంబరంగా, హుందాగా, అత్యున్నత ఆశయాలతో నిర్వహించవలసిన అగత్యాన్ని కొక్కి చెప్పారు.

అమెరికన్ జాతీయుడైన శ్రీ బ్రండేజ్ ఇంకా ఇలా అన్నారు:

"ఒలింపిక్ క్రీడలు అమెచూర్ ప్రతిపత్తి కలిగి వుండాలి, భౌతిక నిరిసంపదలకు ప్రాధాన్యంకల ప్రస్తుత ప్రపంచంలో అమెచూర్ సిద్ధాంతాచరణ అత్యావశ్యకమైవున్నది. అమెచూరిజం వాస్తవత్వం వంటిదే; మైదాని పోలివుండే ప్రేమలంత గొప్పది. డాలర్లతో కొలవలేనిది. అమెచూరిజమ్ లేనిదే ప్రపంచానికి గౌరవమే వుండదు."

రోమ్ క్రీడోత్సవం ఇంకా ఉన్నత స్థాయిని అందుకోగలదని ఆశిస్తున్నానని చెప్పారు.

ఫుట్‌బాల్ పోటీలలో అమెచూర్ ప్రతిపత్తిని కాపాడడం కష్టంగా వున్నది.

ఒలింపిక్ వార్తలు

ప్రభుత్వం ఒలింపిక్ పోటీలకు భారత బెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య శ్రీ ఎల్. కాకాస్ (రైల్వే) అనే బెయిట్ లిఫ్టరును, జెవిడ్ అబ్రహాం (సినిమానటుడు) అనే అధికారిని పంపుతున్నది. శ్రీ కాకాస్ తన తరగతిలో మూడేళ్ళుగా జాతీయ చాంపియన్‌గా వున్నారు. మూడు రీతులలోను కలిపి 715 పౌనుల ఎత్తుతున్నారు. అనగా ప్రపంచ మొత్తంపై ఈ తరగతివారిలో కనీసం అరవ స్థానమైన సహించగలదు. 1959 లో వార్సాలో జరిగిన ప్రపంచ బెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కాకాస్ స్థానం సహించిన శ్రీ ఎస్. సోనీ బిలిరిక్కాడ్డు 705 పౌనులు.

రోమ్ సమీపంలోగల అక్వా అలటా సాకర్ స్టేడియమ్‌లో 19 వ తేదీన మైత్రీపూర్వకమైన హాకీ మ్యాచీలో భారత్, ఆస్ట్రేలియాను 6-2 గోలులతో ఓడించింది. భారత ఆటగాళ్ళ శిక్షకుడు శ్రీ కిషన్‌లాల్ వి. ఎఫ్. పి. విలేఖరితో ముచ్చటిస్తూ కాకీ హాకీజట్టు ఇప్పుడు చాలా పటిష్ఠంగా వున్నదని, పాకిస్తానును సులభంగా ఓడించగలదని అన్నారు.

20 వ తేదీన జరిగిన స్నేహపూర్వకమైన హాకీ మ్యాచీలో పాకిస్తాన్ జపానుపై 7-0 గోలులతో గెలుపొందింది.

ఆర్. బి. దేశాయ్ "హ్యాట్ ట్రిక్"

దార్-ఎస్-సలాం క్రికెట్ పోటీలో

దార్ ఎస్ సలాం, ఆగస్టు 20: నేడిక్కడ జింఖానా గ్రౌండ్స్‌లో గుజరాత్ క్రికెట్ జట్టుకు, టాంగన్యికా ఎలెవెన్‌కూ మూడురోజుల క్రికెట్ పోటీ ప్రారంభమైంది.

గుజరాత్ ఫాస్ట్‌బౌలర్ శ్రీ ఆర్. బి. దేశాయ్ హ్యాట్ ట్రిక్ సాధించడం, ఎదుటిజట్టు ఆటగాడు శ్రీ భాస్కర్ సాంబురీ కొట్టడం నేటిపోటీలో విశేషం.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

టాంగన్యికా ఎలెవెన్: 186 (భాస్కర్ 105, దేశాయ్ 41 పరుగులకు ఐదు వికెట్లు, జయసింహ 37 పరుగులకు మూడువికెట్లు సమ్మపరిచారు.)

గుజరాత్ ఎలెవెన్, మూడువికెట్లకు 75 (జయసింహ 34 కొట్టారు. నడ్కర్ణి 26 కొట్టారు.)

సంగ్రహ వార్తలు

ఆగస్టు 15 వ తేదీన మధురలో జరిగిన వడేశయ్యర్ కీడింగ్ రూపాల్ బాడ్మింటన్ టూర్నమెంటు డబుల్సు ఫైనల్సులో శ్రీ కరీం, శ్రీ బాలూగారలు శ్రీ గోపాల్, శ్రీ రవిగారలను 29-12, 25-29, 29-13 పాయింట్లతో ఓడించారు.

శ్రీ లంక బాస్కెట్ బాల్ జట్టు పశ్చిమరాష్ట్రం 21 వ తేదీన నుజ్రాసులో ఫ్లాన్సీ మెడికల్ కాలేజి టీమును 100-81 పాయింట్లతో ఓడించింది.

భారత పాకిస్తాన్ ఐక్యతకు మార్గం

జయప్రకాశ్ ఆశాభావం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఆగస్టు 21: భారత్ పాకిస్తాన్ హృదయాలు కలియకపోతే సూర్యుడు ఏర్పడిందని తాను భావిస్తున్నట్లు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ చెప్పారు.

అయితే నేడు ఒక బహిరంగసభలో చెల్లదించిన ఈ అభిప్రాయాన్ని ఆయన విడమర్చి చెప్పలేదు.

అంతేకు పూర్వము మాట్లాడుతూ ఈ రెండు దేశాలకు యుద్ధం గూర్చి ఆలోచించే అవకాశములేదనీ అమెరికా ఆయుధాలతో పాకిస్తాన్ భారతదేశంపై యుద్ధం చేయలేదనీ అట్లాగే భారతదేశం 'అఖండ హిందూస్థాన్'ను స్థాపించలేదనీ శ్రీ నారాయణ్ చెప్పారు.

గండక్ ప్రాజెక్టు నిర్మాణం

ప్రత్యేక మండలిని ఏర్పాటు చేయాలని ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: బీహార్‌లోని గండక్ ప్రాజెక్టును సమర్థంగానూ, పొదుపుగానూ నిర్వహించేందుకుగాను గండక్ కంట్రోలుబోర్డును స్థాపించవలసి వస్తుందని తెలుస్తున్నది.

గత సంవత్సరం డిసెంబరు నెలలో నేపాల్ భారత ప్రభుత్వాలు గండక్ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఉభయదేశాలలోని 88 లక్షల ఎకరాలను సాగుక్రిందికి తీసుకొని రాగలదు. నేపాల్ కాడకం కొరకు 15000 కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే యంత్రాగారాన్ని హూడా ఇక్కడ స్థాపిస్తారు.

ఈ ప్రాజెక్టు ఖర్చు 52 కోట్ల రూపాయలని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని బీహార్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు పంచుకుంటాయి. నేపాల్ ఆనకట్ట కట్టటానికి, కాలువలు త్రవ్వటానికి, విద్యుత్కర్మాగారాన్ని నిర్మించటానికి అనుమతిని ఇస్తుంది.

జలవిద్యుత్ ప్రణాళికలకు మూడవ ప్రణాళికలో అదనపు మొత్తాలు కావాలని సంప్రతింపుల సంఘంవారు గట్టిగా కోరినట్లు తెలుస్తున్నది. వీరి కోరికను ప్రభుత్వం సుస్థిరంచి ఆలోచించగలదని జలవిద్యుత్ శాఖామంత్రి శ్రీ కాజీ మహమ్మద్ ఇబ్రహీం చెబుతూ ఇచ్చారని తెలుస్తున్నది.

సుస్థిరతరగతి, పెద్దతరగతి నీటిపనులకు ప్రాజెక్టులకు 570 కోట్ల రూపాయలూ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 900 కోట్ల రూపాయలు (అణుశక్తి కేటాయించిన 51 కోట్ల రూపాయలతో సహా) కేటాయించడం జరిగిందనిహూడా జలవిద్యుత్ శాఖ మంత్రి చెల్లడించారు.

అనుగ్రహంతో రానిది ఆగ్రహంతో రాగలదా!

భోపాల్, ఆగస్టు 18: ఆపద మొక్కులు అనేక రకాలుగా వుంటాయి. అనుగ్రహం ద్వారా కాకపోతే ఆగ్రహం ద్వారా పైకి కోర్కెలు తీర్చుకోవచ్చునని ప్రజల నమ్మకం. కడపజిల్లా జమ్మలమడుగు తాలూకా భోడియం గ్రామంలో వర్షాలులేవు. కరువు తీవ్రత్వం జంతుబలి ఇస్తే వర్షం కురుస్తుందని అనుకున్నారు. ఫలితం లేకపోయింది. గంగమ్మబిగ్రహం తలమీద కళ్ళపెట్టి, బంగారు తిరిగే, ఆ తల్లికి కోపంతెచ్చి వర్షం కురిపిస్తుందనే నమ్మకంతో అదికూడా చేశారు. ఇదివరిగే అయిదు రోజులైనా ఇక్కడ వర్షపు చినుకు లేదు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ: 7; సా: 1-50; రా: 7. ఆంగ్లంలో వార్తలు - ఉ: 8; సా: 1-30; రా: 9]

బుధవారం ఆగస్టు 24

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-15 ఎస్. సీతారామాంజనేయులు, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.

మ॥ 12-30 (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు, 2-00 శాస్త్రీయ సంగీతం, 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ), 2-50 ప్రసార సమాప్తి, 3-45 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 యువవాణి, 7-15 ప్రసంగము: పి. సీతారామరావు, 7-30 'రేడియో వార్తావాహిని' 7-45 ప్రసంగము: ఎస్. శేషస్వామి, 8-00 విజయ, 8-30 ఆంగ్ల ప్రసంగం, 8-45 మూనిక్ వర్మ: ఖయాల్ పూర్వి, 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే), 9-45 ఎస్. సీతారాముని జాచారి, 10-0 మూనిక్ వర్మ: 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె, 2-10 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 2-20 ఎస్. సీతారామాంజనేయులు, 8-45 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రా. కా. 7-30 ఎ వలె, 9-15 'నివేదన' సంగీత నాటికా గీతాలు, 9-20 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 (హైదరాబాద్ నుండి రిలే) 7-15 (ఎ) వలె 7-45 సంగీతశిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము 1 (హైదరాబాద్ నుండి రిలే) 1-30 కె. లక్ష్మీ నారాయణశాస్త్రి వయొలిన్ 2-30 కాకి కాటి: నిలయవిద్వాంసులు 3-45 (హైదరాబాద్ నుండి రిలే)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (హైదరాబాదునుండి రిలే) 7-40 లలిత సంగీతం కె. భక్తిభూషణాచారి 8 (బి) వలె 8-30 ఎ ఐ ఆర్. వాద్యబృందము 9-15 లలిత సంగీతం 9-30 ఢిల్లీ వలె 9-50 కె. లక్ష్మీనారాయణశాస్త్రి వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్-(ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 సుప్రభాతం 7-15 తమిళ వా. 7-30 ఆలత్తూరు సభలో దరులు 8-0 మధురగీతం.

మ॥ 12-30 సూర్యమిక పాఠశాలలకు (తమిళము) 1-0 (తిరుచ్చినుండి రిలే) 1-30 గానసమంజరి 1-40 హిందీ వా. 1-50 గీతమంజరి 2-0 తమిళ వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము)

సా॥ 5-30 ఎస్. కాంకట స్వామిరాజు గోటువాద్యం 6-5 ప్రాంతీయ వెయిదిగళో 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 తమిళ వా. 7-30 (ప్రసంగము (తమిళము) 7-45 తిరుచ్చి వలె 8-0 సేలం డి. చెల్లం అయ్యంగార్ 8-30 రాజలక్ష్మి నారాయణన్ 9-0 ఇ. రామచంద్ర చెట్టియార్ 9-30 అపూర్వ కిరణలు: తిరుపత్తూర్ చెల్లమ్మాళ్ 9-45 చెంగల్పట్ ఎస్. వి. నటరాజ సుందరం నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ఎ వలె 1-0 కదంబం 1-40 గీతమంజరి 2-0 మధురసంగీతం 2-10 ఎ వలె.

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6-00 ఎ వలె 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీత మాల 7-45 ప్రసంగము మద్దిపట్ల సూరి నాటిక 8-0 జగిత్తలు 8-30 ఎ వలె 9-25 వాద్యసంగీతం 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడలో ఎమ్యూజిమెంటు పార్కుల మూసివేత

పురపాలక సంఘంపై దావాలు కొట్టివేస్తూ జిల్లా మునసబ్ తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 19: ప్రభుత్వ జీవనసబు శ్రీ కె. వి. శివరామారావు ఇచ్చిన తీర్పు ఫలితంగా ఈపట్టణంలోని ఎమ్యూజిమెంట్ పార్కులు రెంటినీ మూసివేశారు. ఈ పార్కుల యజమానులు పురపాలక సంఘంపై వేసిన దావాను జిల్లా మునసబు కొట్టివేశారు. పురపాలక సంఘానికి ఖర్చులను యిచ్చుకోవలసినదని హూడా ఆయన ఆదేశించారు.

ఈ పట్టణంలో రెండు ఎమ్యూజిమెంట్ పార్కులున్నాయి. ఒకటి "మోడరన్ ఎమ్యూజిమెంట్ పార్కు"; రెండవది 'వెరైటీ ఎమ్యూజిమెంట్ పార్కు' మొదటి పార్కుకు 59 ఆగస్టు 5 వ తేదీనుండి మూడు నెలలపాటు యిచ్చిన లైసెన్సు గడువును మరో 9 నెలలపాటు పొడిగించేందుకు పురపాలక సంఘం నిరాకరించింది. రెండవపార్కుకు భవనంకట్టుకొనడానికాని వినోద ప్రదర్శనలకు పురపాలక సంఘం లైసెన్సు ఇవ్వలేదు. భవన నిర్మాణానికి యిచ్చిన అనుమతి వినోద ప్రదర్శనలకు యిచ్చే లైసెన్సులో సమానమేనన్నవాది వాదాన్ని కోర్టు తిరస్కరించింది.

'మోడరన్ ఎమ్యూజిమెంట్ పార్కు'కు సంబంధించిన దావా సంగ్రహం ఇది:—చట్టంప్రకారం లైసెన్సు పొందిన ఎమ్యూజిమెంట్ పార్కునుకడపే ఉద్దేశంతో వాది శ్రీ వి. వి. సింహాచలం శాశ్వత భవనాన్ని కట్టారు. ఇక్కడ వినోద ప్రదర్శనలను, ఇతర స్కేటింగ్ గేమ్సును నడిపేందుకు పురపాలకసంఘం లైసెన్సును పదేపదే మంజూరుచేస్తోంది. 5-8-59 తేదీన మూడు నెలలపాటు లైసెన్సును పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి మంజూరుచేశారు. ప్రజారోగ్య శాఖ డైరెక్టరు యీ భవనాన్ని శాశ్వత భవనంగా గుర్తించారు. ఇందువల్ల కమీషనరు పాలీసా లైసెన్సు తీయవలసి ఉంది. ఈ గడువు మూడు నెలలు పూర్తికాకముందే గత అక్టోబరు 5, 14 తేదీలలో మరి 9 నెలలపాటు లైసెన్సు యివ్వవలసినదిగా వాది కోరాడు. దీనికి అవసరమైన రుసుము రు 15 లు కూడ చెల్లించాడు. కాని జిల్లా మేజిస్ట్రేటు గత సెప్టెంబరు 10 వ తేదీన ఆగస్టు 5 వ కమీషనరు యిచ్చిన లైసెన్సును పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ రిపోర్టు కారణంగా రద్దుచేశారు. ఈ ఉత్తర్వు కారణంగా లైసెన్సును పునరుద్ధరించే వీలులేదని కమీషనరు తెలియజేశాడు. అయితే యీపార్కు విషయంలో ప్రజల నుండి ఎలాంటి అభ్యంతరము కాని, ఫిర్యాదుకాని రాలేదు. లైసెన్సును మేజిస్ట్రేట్ రద్దుచేయడం అసంబద్ధం! పైగా ఆయనకు యీ ఉత్తర్వుచేసే అధికారంలేదు. అందువేత వాది హైకోర్టులో రిట్ దరఖాస్తు పెట్టాడు. ఈ దరఖాస్తును విచారణలో పెట్టి, మేజిస్ట్రేట్ యిచ్చిన రద్దు ఉత్తర్వును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఇందువల్ల ప్రతివాది లైసెన్సును నిరాకరించడం ఎంతమాత్రం సమర్థనీయంకాదు. పైగా యీ నిరాకరణవల్ల వాది ఎంతో నష్టం భరించవలసి వస్తోంది.

పురపాలక సంఘం తరఫున యిలా వాదించారు:

వాది చేసిన ఆరోపణలలో నిజం ఏమీలేదు. ఇచ్చిన లైసెన్సు గత నవంబరు 4 వ తేదీతో పూర్తి అయింది. ఈ గడువు పూర్తికాకుండానే వాది దావా చేసి, తాత్కాలిక ఇంజక్షన్ సంపాదించాడు. శాశ్వత భవనమైనా సాలీసా లైసెన్సు యివ్వాలని సి. వి. ఆర్. చట్టంలో ఎక్కడాలేదు. లైసెన్సును మంజూరు చేయడం, దానిని పునరుద్ధరించడం లైసెన్సుయిచ్చే అధికారి విచక్షణ ప్రకారం జరుగుతుంది. 12 శక్తిగల కింద జిల్లా మేజిస్ట్రేటు లైసెన్సును రద్దు చేశారు. మేజిస్ట్రేటు ఉత్తర్వును కాదనే హక్కు పురపాలక సంఘం అధ్యక్షునికిలేదు. దీనికి సంబంధించి కోన్సిలుకు అప్పీలు చేయవలసి ఉంది.

దీనిపై న్యాయమూర్తి ఇలా అభిప్రాయ పడ్డారు: ఆటలలో పక్షపాతంజరుగుతున్నారనీ, ఇది జూదంతో సమానమనీ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు రిపోర్టును మాత్రం ఆధారంగాచేసికొని రిట్ దరఖాస్తు పెట్టారు. ఇది వరలో యిలాంటి కారణం జూదపుశాలలు పెట్టారనీ ఇవి ఋజువు కాలేదనీ వాద ప్రతివాదులలో తెలిపారు. అయితే పక్షపాతం జరుగుతున్నారన్న విషయాన్ని పోలీసులు రిపోర్టు చేశారన్న విషయం ఉంది. దీని ఆధారంగానే మేజిస్ట్రేటు ఉత్తర్వు యిచ్చారు.

సి. వి. ఆర్. చట్టం ప్రకారం లైసెన్సులు మంజూరు చేయడంలో ప్రభుత్వం అప్పుడప్పుడుయిచ్చే గుర్తులను కమీషనరు పరిగణించాలా వద్దా అన్న ప్రశ్న ఉంది. స్కేటింగ్ గేమ్సును నిరాదరిస్తారనీ ఇవి ఛాన్సు గేమ్సుగా మారే అవకాశం ఉన్నదనీ అన్న కారణం లైసెన్సును నిరాకరించేందుకు పరిపోదని రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు. ఎమ్యూజిమెంట్ పార్కులు మొదలైనవాటిలోట్లు ఆటలను అదుపులో పెట్టడానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులో సూచనలు చేసింది. దానిలో కొన్నిటిని "స్కేటింగ్ గేమ్స్"గా పేర్కొన్నారు. లైసెన్సుయిచ్చే అధికారి రాష్ట్రప్రభుత్వానికి లోబడిన వాడు కనుక ప్రభుత్వ సూచనలను ఆయన పాటించవలసి ఉంది. ప్రతి పౌరునికీ తన యిష్టంవచ్చిన వ్యాపారం చేసికొనే హక్కును రాజ్యాంగం యిస్తోంది. అయితే ప్రజాక్షేమంద్వారా ప్రభుత్వానికి సమంజసమైన సూచనలనిచ్చే అధికారం ఉంది.

ఎమ్యూజిమెంట్ పార్కులలోని "స్

విజయవాడలో కలరా, మలేరియా ఉధృతం

పురపాలకసంఘం ఆరోగ్య శాఖపై పౌరుల అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 22: విజయవాడలో మలేరియా ఉధృతంగా వ్యాపిస్తోంది. దీనికి కారణం పట్టణంలోని మురికి నీరు, దోమలు కారణమని భావింపబడుతోంది. కొన్ని ప్రాంతాలలో కలరావ్యాధికూడా సోకిన సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ పట్టణంలో అన్ని ప్రాంతాలలోను దోమలు విపరీతంగా ఉన్నాయి. ఇంతవరకు వర్షాలు లేక పోవడంవల్ల కొంత మెరుగుగా ఉన్నదే కాని వర్షం పడడంతో ఇవి మరింతి విజృంభిస్తాయి. మురికి కాల్వలను పరిశుభ్రం చేయడంలో పురపాలక సంఘ ఆరోగ్యశాఖ కట్టుదిట్టంగా వ్యవహరించడం లేదని పరిస్థితిని చూస్తే స్పష్టం ఔతోంది. కాల్వలలో ప్రవహించవలసిన మురికినీరు కొన్నిచోట్ల రోడ్లపైనే ప్రవహిస్తోంది. ఇందువల్ల దోమలు అమితంగా ఉన్నాయి. అనేక కుటుంబాలకు కుటుంబాలే మలేరియా వ్యాధికి గురి ఔతున్నాయి. దోమలను అరికట్టేందుకు పురపాలక సంఘం ప్రత్యేకశ్రద్ధ వహించవలసి ఉన్నది. కొన్ని పేటలలోని ప్రజలు తమ ప్రాంతాలలో ఆరోగ్యశాఖ సిబ్బంది అజమాయిషీ ఏమీ లేదని చెపుతున్నారు.

ప్రస్తుత సమయంలో మలేరియా వ్యాధి నివారణకు గట్టి చర్యలు తీసికొనకపోతే పరిస్థితి మరింత అధ్వాన్నం ఔతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

విజయవాడ లయన్స్ క్లబ్

ప్రథమ వార్షికోత్సవంలో 13 మందికి విద్యా వేతనాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 15: ఈ పట్టణ కళాశాలలలోను, ఉన్నత పాఠశాలలలోనుగల విద్యార్థులు 13 మందికి రు. 1840 ల విద్యా వేతనాలను స్థానిక లయన్స్ క్లబ్ నిన్న సాయంకాలం జరిగిన ప్రథమ వార్షికోత్సవ సభలో బహూకరించింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు లయన్స్ జిల్లా గవర్నరు శ్రీ యం. వెంకటరామన్ అధ్యక్షత వహించారు. శ్రీమతి ఎస్. కమలారామారావు విద్యా వేతనాలను పంచిపెట్టారు.

విద్యా వేతనాలను యీ దిగువవారికిచ్చారు. పి. యు. సి. విద్యార్థులు కుమారి టి. దుర్గాకుమారి, శ్రీ సి. హెచ్. రామచంద్రన్ (విఎస్. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల), కె. శివప్రసాద్ (లయోలా)లకు డాక్టర్ కె. రూ. 280 లు యిచ్చారు.

అరుగురు ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు రు. 125 ల వంతున ఇచ్చారు. వారిపేర్లు: ఎ. గోపాల కృష్ణమూర్తి (ఎ. కె. పి. టి. ఎం. హైస్కూలు), కుమారి టి. నిర్మలాదేవి (పి. ఎస్. జి. ఎం. హైస్కూలు), పి. కె. ఆర్. ఆనందకుమార్ (గాంధీజీ మునిసిపల్ హైస్కూల్), కె. చిరంజీవిరావు, కె. వి. ఎస్. కృష్ణదేవరాయలు (ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు), కుమారి బి. హేమలత (సి. వి. ఆర్. జి. ఎం. హైస్కూలు).

ఈ దిగువ ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు రు. 62-50 వంతున యిచ్చారు. కుమారి ఎం. దుర్గా అన్నపూర్ణమ్మ, డి. కుశిల (విఎస్ అజారియా హైస్కూల్), పి. వెంకయ్య, కె. గంగరాజు (విఎస్ గ్రాన్టీ హైస్కూలు).

క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. ఎన్. చారి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీరామమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు.

గవర్నరు శ్రీ వెంకట్రామన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లక్ష్యాలను వివరించారు. తమ జిల్లాలోని ఉత్తమమైన వాటిలో విజయవాడ క్లబ్ ఒకటనీ, విద్యార్థులకు వేతనాలు ఏర్పాటు చేయడం హర్షించ తగినదనీ అన్నారు. 90 దేశాలలో 18984 క్లబ్బులున్నాయనీ, వీటిలో 595983 మంది సభ్యులున్నారనీ చెప్పారు.

ఎస్. ఆర్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. రామారావు, గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. రంగనాథం క్లబ్ కృషిని ప్రశంసించారు.

అనంతరం కుమారి శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మీలలిత గానం చేశారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్ ఆగస్టు 20: శ్రీ యస్. రామశాస్త్రులు నాయుడును ద్వితీయ శ్రేణి కమిషనర్ గా ప్రమోటు చేసి మూడువారాలు కిలవుమీద పనిచేస్తున్న శ్రీ సయద్ అహమ్మద్ ఖాన్ ఒంగోలు పురపాలక సంఘం కమిషనర్ గా నియమించారు.

శ్రీ టి. బసవన్న అనంతపురం మునిసిపలు కమిషనరుగా నియమించారు.

శ్రీ కె. సత్యనారాయణను అనంతపురం నుండి బదిలీచేసి వరసారావుపేట మునిసిపలు కమిషనరుగా నియమించారు.

మద్రాసు సెంట్రల్ స్టేషన్

నందు దిగే ప్రయాణీకులందరు! మీ ఎదురుగా కడివైపునకే గల

బుహారీ

హోటలును గమనించండి!!

విచ్చేసి — సేద తీర్చుకొని — దాహము తీర్చుకోండి — ఆకలి పోగొట్టుకోండి

బుహారీ హోటల్

సెంట్రల్-మదరాసు · ఫోన్: 55976

పంచాయితీ సమితి, చింతలపూడి

పశ్చిమ గోదావరిజిల్లా, చింతలపూడి తాలూకా, చింతలపూడి పంచాయితీ సమితి పరిధిలో యింజనీరింగు పనులు నిర్వహించుటకుగాను, రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా చేర్చుకొనుటకుగాను, అనుభవము గలవారినుండి 20-9-1960 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు రు 25-00లు చింతలపూడి సబ్ రిజిస్ట్రారులో "చింతలపూడి పంచాయితీ సమితి నిధి" క్రింద చలానా కట్టి అర్జీతో జతపర్చవలెను.

దరఖాస్తుదారులు తమ అర్జీతోబాటు తమకిచ్చిన వారివద్దనుండి పొందిన ఆస్తి నిర్వహణల సర్టిఫికెట్టు (సాల్వెన్సీ సర్టిఫికెట్టు) మరియు వారికి పనులు నిర్వహించినట్టులోపూర్వానుభవమున్నట్లు తేలుపు వివరముల సర్టిఫికెట్టు జతపర్చి పంపవలెను.

సూచన: చింతలపూడి సబ్ రిజిస్ట్రారులో సమితినిధి క్రింద చలానా కట్టుటకు ముందుగా బ్యాంకువలన్ మెంటు ఆఫీసరుగారి అనుమతిని పొందవలెను.

(సం) కోటగిరి వెంకటరంగారావు, ప్రసిడెంటు.

హోం (రవాణా-IV) శాఖ

మెమొరాండం నెం. 1/60-8-

తేదీ 10 ఆగస్టు 1960.

ప్రకటన

1939 వ సం.పు. మోటారు వాహనాల చట్టం 68-సి సెక్షను క్రింద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా కార్పొరేషను చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిచే, 1960 మే 26 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటు II వ భాగంలో 859-866 వ పేజీలలో ప్రచురింపబడినట్టి గుంటూరు జిల్లా రోడ్డు రవాణా సర్వీసు పథకాల విషయంలో దాఖలు చేయబడిన అభ్యంతరపు పిటిషనన్లలో పేర్కొనబడిన అభ్యంతరాలను గూర్చి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖామంత్రి, హైద్రాబాదు సచివాలయం భవనంలోని కమిటీ హాలులో 1960 సెప్టెంబరు 3,5,6 వ తేదీలలో సాయంత్రం 3 గం.ల నుంచి 5 గం.ల వరకు విచారణ జరుపగలరని యీ పిటీషన్లు దాఖలుచేసిన వారి కందరికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

2. ఈ తేదీలలో అంటే 1960 సెప్టెంబరు 3,5,6,వ దరఖాస్తుదార్లుస్వయంగా గానీ లేదా వారి అధికారిక ప్రతినిధిగాని విచారణ సమయంలో హాజరై తాము వ్యక్తిగతంగా చెప్పదలచుకున్న అంశాలను వివరించవచ్చునని ఆదిశగా యీ విషయంలో తమ అభిప్రాయాలను చెప్పగోరవలసిన వారికి అవకాశం ఇవ్వబడగలదని కూడా ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఒకవేళ దరఖాస్తుదార్లుగానీ వారి ప్రతినిధులుగాని ఆ ప్రకారం చేయనట్లయితే లిఖిత పూర్వకంగా వారు ఇదివరకే పంపుకున్న అంశాలు తప్ప వ్యక్తిగతంగా చెప్పగోరవలసిన విషయాలేమీలేవని భావింపబడి ఆ ప్రతిపదికపై అనంతరచర్య గైకొనబడగలదు.

3. దరఖాస్తుదార్ల వాదనలు వివరించి కడువాయిదా చేయగోరుతూ వచ్చు అభ్యర్థనలు ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలింపబడవు.

శ్రావణ్ కుమార్

ప్రభుత్వ ఉపకార్యదర్శి.



తోళ్ళపరిశ్రమ గురించి శ్రీ నాయుడమ్మ సంఘం పరిశీలనచేసి నివేదిక సమర్పించింది. ఇందులో శ్రీ నాయుడమ్మ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు ఆ నివేదికను అందజేస్తున్నారు. ప్రక్కను శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వున్నారు.

పాకిస్తాన్లో 5 రోజులు నెహ్రూ పర్యటన

విజయలక్ష్మీ, ఇందిరలతో 19న ప్రయాణం

కరాచీ, ఆగస్టు 21: ప్రధాని శ్రీ నెహ్రూ వచ్చే మాసంలో పాకిస్తాన్ దర్శిస్తారు. లండన్ లోని భారత హైకమిషనర్ శ్రీమతివిజయలక్ష్మీపండిట్, శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ నెహ్రూ వెంట ఉంటారని నేడిక్కడ తెలియజేయబడింది.

శ్రీ నెహ్రూ 5 దినాలపాటుపర్యటిస్తారని తెలుస్తున్నది: ప్రధాని శ్రీ నెహ్రూ 19వ తేదీ ఇక్కడకి వచ్చి మరుసటి దినం పాకిస్తాన్‌తో కుదిరిన కాల్వనీటి ఒప్పందం కొగియలపై సంతకం చేస్తారని భావించ బడింది.

రష్యాపై అమెరికా దురాక్రమణ చర్యలు

సమితి సర్వప్రతినిధిసభలో చర్చించాలని సోవియెట్ సూచన

మాస్కో, ఆగస్టు 21: సోవియట్ యూనియన్‌పై అమెరికా జరుపుతున్న 'దురాక్రమణచర్యల'వల్ల ప్రపంచశాంతికి ఏర్పడుతున్న ప్రమాదాన్ని గురించి సమితి సర్వప్రతినిధిసభలో చర్చించాలని రష్యా నేడు సూచించింది.

వచ్చే నెలలో జరగబోయే సర్వప్రతినిధిసభా సమావేశం ఏర్పరచే అంశాలలో ఈ సమస్యను చేర్చవలసిందని రష్యావిదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో సమితి ప్రధానకార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డుకు ఈ 20 వ తేదీన ఒక లేఖ వ్రాశారు.

తామిట్లా ఎందుకు కోరుతున్నదీ వివరించే మరొకపత్రాన్నికూడా శ్రీ గ్రోమికో ఈలేఖకు జతపర్చి పంపారు.

సమితి సిద్ధాంతాలనూ, ఆశయాలనూ ఉపేక్షించి అమెరికా తన సైనిక విమానాలను రష్యా ఆకాశవీథిలోకి పంపుతున్నదనీ, ఇది దురాక్రమణ చర్యేననీ అపత్రంలో పేర్కొన్నారు.

విజయవాడ యువజన కాంగ్రెసు

విజయవాడ, ఆగస్టు 15: ఈపట్టణ యువజన కాంగ్రెస్ సంఘానికి యీ దుగువవారు ఎన్నికైనట్లు ఎన్నికోద్యోగి శ్రీ పులిపాక సుబ్బారావు నిన్నరాత్రి ప్రకటించారు.

ప్రధాన కార్యదర్శి-శ్రీ గ్రంథి రఘునందనరావు; కార్యదర్శులు-శ్రీ వాండ్రాశి పోతన్న, కాకరపర్తి వెంకటరత్నం; కోశాధికారి- శ్రీ గెద్దా మల్లి ఖార్జునరావు; చీఫ్ అర్గనైజరు- శ్రీ పొములపాటి కృష్ణారెడ్డి; కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు మాటూరి రామచంద్రప్రకాశరావు, వక్కలగడ్డ గోవిందరావు మానేపల్లి రాధాకృష్ణమూర్తి, మునికొండ ప్రఫుల్ల చంద్రరావు, గుండు వెంకటేశ్వరరావు, శ్రీమతి పైడిముక్కల నాగమణి; జిల్లా ప్రతినిధులు- శ్రీ గెద్దా మల్లి ఖార్జునరావు, శ్రీమాటూరి రామచంద్ర ప్రకాశిరావు. (స్వ. వి.)

బడిపిల్లల మధ్యాహ్న భోజన సౌకర్యానికి 144 కోట్లు అవసరం

కొంత తల్లిదండ్రులవద్ద వసూలు చేయాలని పాఠశాలల ఆరోగ్య సంఘం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 21: పాఠశాలల ఆరోగ్య కార్యక్రమాలక్రింద ఆయా పాఠశాలల్లో విద్య నభ్యసిస్తూన్న పిల్లలందరకు మధ్యాహ్నపు భోజన సౌకర్యాలు కలిగించాలని, అందుకై మొత్తం రూ. 144 కోట్లు ఖర్చు కాగలదని, ప్రభుత్వానికి తాను సమర్పించిన నివేదికలో "పాఠశాలల ఆరోగ్య సంఘం" పేర్కొన్నది.

ఈ ఖర్చుమొత్తాన్ని రెండువిధాలుగ సేకరించాలని యీ సంఘం సూచించింది. (1) ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖ, జాతీయాభివృద్ధి, సహకారశాఖల నుండి సమపాళ్ళలో ధనాన్ని కేంద్ర ప్రభుత్వం సేకరించాలి. (2) మిగతా సగభాగాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయాప్రాంతాల ప్రాంతీయసంఘాలు స్వచ్ఛంద సంఘాలు, రాష్ట్రప్రభుత్వాలు భరించేయాలి.

జాతీయాభివృద్ధి దశాలలోని విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమాలకుగాను మూడవప్రణాళికా కాలంలో 12.47 కోట్లు ఖర్చుకాగలదని యీ సంఘం అభిప్రాయపడింది.

స్వగృహంలోని ఆహారంలో తక్కువ పౌష్టికాన్ని అన్ని బలవర్ధక అంశాలను మధ్యాహ్నపు భోజనాలలో పిల్లలందరికీ లభ్యమయేటట్లుగా చూడాలని, ప్రాథమిక పాఠశాలల్లో చేరేముందు పిల్లలందరికీ, తల్లిదండ్రుల సమక్షంలో వైద్యపరీక్ష జరగాలని, దీనివల్ల తమ పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు తగినశ్రద్ధ వహించటానికి వీలు కలుగుతుందని ఈసంఘం సూచనల్లో వున్నది.

ప్రతి 5 వేల పిల్లలకు తన పూర్తి కాలాన్ని వినియోగించే ఒకడాక్టరు ఉండాలని, సౌధ్యమైనన్ని స్థలాల్లో డాక్టరుకు తోడుగా ఒక సహాయ వైద్యుడు, నర్సు ఉండాలని తన నివేదికలో యీసంఘం పేర్కొన్నది.

గ్రామీణప్రాంతాలలో పనిచేయటానికి వైద్యులను ప్రోత్సహించే నిమిత్తం వారికి మంచి జీతం, ఉచిత గృహం, వారిపిల్లలకు విద్యాసౌకర్యాలు వగైరాలను కల్పించాలనిగూడా యీ సంఘం సూచించింది.

ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించటానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ నీయాలని, విద్యాలక్ష్యాలన్నిటినీ విజయవంతం చేయటానికి ఆరోగ్య కార్యక్రమాలను పాఠశాలల్లో సమర్థవంతంగా నిర్వహించాలనిగూడా యీసంఘం నివేదిక స్పష్టం చేసింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో శ్రీమతి రేణుకా రాయ్ ఎం. పి. అధ్యక్షతన యీసంఘం తనపని ప్రారంభించింది.

మశూచి నివారణ వారం

నవంబర్ 1 నుంచీ మొదలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: నవంబరు ఒకటవతేదీనుంచి "మశూచి నివారణ వారం"ను పాటించాలని శుక్రవారం నాడు ఇక్కడ సమావేశమైన మశూచి నివారణసంఘం శ్రీ వి. కె. బి. పిళ్లై అధ్యక్షతన నిర్ణయించింది.

లింఫ్ ఉత్పత్తికిగాను భారత ప్రభుత్వము రూ 15 లక్షలు మంజూరు చేసే విషయమై ఆలోచిస్తున్నది.

సెదర్లాండ్సు ప్రభుత్వంఇచ్చే 10లక్షల డోసుల మశూచిమందులో 5 లక్షలు కలకత్తాకు జేరినట్లుగా సెపంఘం తెలుసుకున్నది. మిగతా సగం వచ్చే అక్టోబరులో జేరగలదని భావిస్తున్నారు.

1961 సెప్టెంబరులో ప్రారంభమయ్యే మశూచినివారణ కార్యక్రమానికి పనికి వచ్చే కార్యక్రమ పట్టీలను తయారు చేయాలని ఇదేవిధంగా చుట్టుప్రక్కల దేశాలు, కూడా చేయాలని కోరటానికి యీసంఘం నిర్ణయించింది.

దేశంలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలి

ప్రస్తుత రాజకీయాలు నియంతృత్వానికి దారితీస్తాయని జయప్రకాశ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20: దేశంలో జాతీయ ప్రభుత్వము ఏర్పాటుచేయాలని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

పార్టీరాజకీయాలతో ప్రజలు విసిగిపోయారని, ఈ పరిస్థితి అంతమైతేతప్ప, లేకపోతే నియంతృత్వానికి దారితీయగలదని అప్పుడు వ్యాధికంటే చికిత్సబాధ ఎక్కువ అవుతుందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

"ప్రస్తుతము రాజకీయ విధానము బాధ్యతారహితముగావుంది. దేశంలో ప్రజాసామ్యం పట్టిల్లాలంటే ప్రజలు తమబాధ్యతలను గుర్తించేటట్లు చేయాలి. ఐకమత్యముతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న వారంతా కలిసి కూర్చొని సమిష్టి కార్యక్రమమును తయారు చేసుకోవటం అవసరం." అని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

పరిమార్దు తగాదాలో సంప్రదింపుల కోసం చైనా ఉద్యోగుల రాక గూర్చి ప్రస్తావిస్తూ ఇది చాలా క్లిష్టమైన సంగతేనీ, అయితే భారతీయులందరు శాంతియుతముగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలనుకుంటున్నారని. కాని శాంతియుత సంప్రదింపులద్వారా ఈ సమస్య పరిష్కార మవుతుందనే ఆశతప్పుపగావుందనీ శ్రీ సర్వోదయ నాయకుడు చెప్పారు.

ఈ సమస్యా పరిష్కారమునకు వినోబాజీ సూచించిన 'శాంతి-అహింస' ఒక్కటేమార్గము వున్నదనీ చైనావారి దురాక్రమణ ఒకవిధముగా కీడులో మేలు అని శ్రీ జయప్రకాశ్ చెప్పారు. కారణం ఈచర్య భారతీయులందరినీ మేల్కొలిపి హుషారులో వుంచిందన్నారు.

బస్సుతో 'టాంపో' ఢీ

జలంధర్, ఆగస్టు 20: మూడు చక్రాల 'టాంపో' ఎదురుగా వస్తున్న బస్సుతో నేడు ఢీకొనగా 'టాంపో' డ్రైవరు హిమాచల ప్రదేశ్ చలి విడిజనల్ ఆఫీసరు అక్కడికక్కడే మరణించారు. 5 మంది గాయపడ్డారు. ఇక్కడికి 5 మైళ్ళలోని మూరగూ సి లెవెల్ క్రాసింగ్ దగ్గర ఈ సంఘటన జరిగింది.

ముందున్న ఎడ్లబండిని టాంపో దాటుతూండగ ప్రమాదంసంభవించినది.

స్వతంత్రపార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. సుబ్బారావు ఈనెల 18 వ తేదీన దేశంపేట నియోజకవర్గం ఒకటవవార్డు పరిధిలో పార్టీ కార్యాలయమునకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ స్థానిక కార్యాలయానికి శ్రీ మహమ్మద్ మున్నూర్ ఆలీ అధ్యక్షుడుగనూ పండిట్ సూరోజ్ ప్రసాద్ మిశ్రా కార్యదర్శిగనూ ఎన్నికైనారు.

వచ్చేనెల 13 న జాతీయ ప్రణాళికా దినం

తృతీయప్రణాళికపై విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: సెప్టెంబరు 18 వ తేదీన దేశంలోని అన్ని "ప్రణాళికా సదస్సులు" "జాతీయ ప్రణాళికా దినం"గా జరుపబడతాయి.

దేశంలోని విద్యార్థులదృష్టిని మూడవ ప్రణాళికమీదకు, ఇతర ప్రణాళికాసమస్యలమీదకు మళ్లించటమే ఈ ప్రణాళికాదిన లక్ష్యం. ప్రణాళికా సదస్సులను మరింతగా ప్రచారం చేయటం కూడా దీనిలక్ష్యాలలో ఒకటి.

సెప్టెంబరు 18 లో ప్రారంభించి కాని, ముగించి కాని మొత్తం మూడురోజులు జరిగే ఈ ఉత్సవాలలో ఉపన్యాసాలు, పత్రపఠనపు పోటీలు, సదస్సులు, వ్యాసరచనా పోటీలు, చలనచిత్ర ప్రదర్శనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

వ్యాసరచనా పోటీలో గెలుపొందినవారికి వరుసగా రూ॥ 250, రూ 150, రూ॥ 100 బహుమతులు నీయటానికి ప్రణాళికాసంఘం నిర్ణయించింది.

టాటావారి 501 బార్ సబ్బు

ఫిలిప్స్

షర్టింగ్స్

నూలుపట్టు ధోవతులు

ప్రింటెడ్ వాయిల్స్

రవ సెల్లాలు

RAIPUR MILLS LTD. AHMEDABAD

SANFORIZED REGISTERED TRADE MARK

రైపూర్ మిల్స్ లిమిటెడ్,

అహమదాబాద్

ఆరోగ్యశాఖపట్ల ప్రభుత్వ అశ్రద్ధ: మంత్రి విచారం

తృతీయ ప్రణాళికలో ఎక్కువ డబ్బు కేటాయించాలని పి. వి. జి. రాజు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: తృతీయ ప్రణాళికలో వైద్యము, ఆరోగ్యమునకు ఎక్కువ ధనం కేటాయించాలని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు కోరారు.

నిన్న భారత వైద్యసంస్థలో భారత ప్రజారోగ్యసంస్థ ఆంధ్రప్రదేశ్ విభాగమునకు ప్రారంభోత్సవం జరుపుతూ తృతీయ ప్రణాళికక్రింద ఆరోగ్యానికి రూ 7 కోట్లు కేటాయించారని, యీ మొత్తము అవసరమైన ప్రాంతాలలో కొత్తగ నీటిగొట్టాలు వేయటానికి చాలదని శ్రీ రాజు చెప్పారు.

సభకు భారత ప్రజారోగ్యసంస్థ అధ్యక్షుడు శ్రీ బర్కత్ నారాయణ్ అధ్యక్షత వహించారు.

"87 కోట్ల ఆంధ్రప్రదేశ్ బడ్జెటులో ప్రజారోగ్యానికి కోటి రూపాయలు మాత్రము కేటాయించారు. ఇతర దేశాలలో ఆరోగ్యశాఖకు బడ్జెటులో కనీసం 20 నుంచి 25% వరకు ఉంటుంది. నీటి సరఫరా, పారిశుద్ధ్యముకూడా ప్రజారోగ్య కార్యక్రమంక్రిందకే వస్తాయి. అయితే వీనిపట్ల ఎక్కువశ్రద్ధ చూపనందుకు విచారముగా వుంది.

కార్మికుల ఆరోగ్య బాధ్యతలను ఆయా సంస్థల యజమానులు వహించేటట్లు చూడాలి. ప్రజారోగ్యం, మంచి నీటి వసతులు సరిగాలేనందున పరిశ్రమల అభివృద్ధికికూడా ఆటంకముగా వుంది" అని శ్రీ రాజు అన్నారు.

కర్నూలు బర్కత్ నారాయణ్ అధ్యక్షోపన్యాసంలో ప్రజారోగ్య ఉద్యోగి హోదానుబట్టి జిల్లాపైద్యాధికారి హోదాకు పెంచాలని సూచించారు. డాక్టర్లు పలే ప్రైవేటు ప్రాక్టీసు చేసుకొనుటకు వీలులేనందుకు ప్రజారోగ్య ఉద్యోగుల జీతాలను హెచ్చించాలన్నారు.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ సి.ఆర్. రెడ్డి [illegible] చెప్పారు. అధ్యక్షులు [illegible] వారు.

అంతర్విశ్వ విద్యాలయ నాటికల పోటీ

ఆకాశవాణిచే నిర్వహణ

బొంబాయి, ఆగస్టు 21: గత సంవత్సరం జరిగిన పద్ధతిమీదనే ఈ సంవత్సరము కూడా అంతర్విశ్వ విద్యాలయ నాటిక (ఆకాశవాణి) పోటీలను జరపాలని అఖిల భారత ఆకాశవాణి నిర్ణయించినదని భారత ప్రభుత్వ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో ఈ పోటీ జరుగుతుంది. హిందీ మాతృభాషకాని విద్యార్థులకు వేరే పోటీవున్నది. హిందీకి చెందని విశ్వవిద్యాలయం ఒక స్వంత రచనకాని, లేదా అనువాదాన్నికాని హిందీలో వ్రాసి పంపాలి.

ఒక్కొక్క భాషకు ఒక్కొక్క రచన చొప్పున ప్రతీ విశ్వవిద్యాలయం ఎన్ని భాషలలోనైనా రచనలు పంపవచ్చు. ఏ నాటికా ప్రసారకాలంలో 30 నిమిషాలకు మించరాదు. విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు మాత్రమే తమ సొంత రచనలను పంపాలి.

సమీపంలోని ఆకాశవాణి కేంద్రానికి ఆయా విశ్వవిద్యాలయాలు విద్యార్థుల రచనలను పంపవలసిన ఆఖరు తేదీ 25, సెప్టెంబరు, 1960.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రహ్లాదరావు నివేదిక సమర్పించారు. డాక్టర్ తిమ్మజీరావు వందనములర్పించారు.

ఒంట్లో బాగుండ లేదా?

తల నొప్పి
జ్వర చిహ్నములు
జలుబు మరియు ఫ్లూ
దంతము నొప్పి
వీటన్నిటికి

'ASPRO'

వానికి 'ఆస్ప్రో' మాత్రమే కావలెను

'ఆస్ప్రో'లో మనుపెన్నడు కనుగొనబడని రాలా శక్తివంతముగా, శరవేగంతో పనిచేసే మరకీలకము నొప్పులను, జ్వరమును తగ్గించుటలో ప్రపంచ మందంతటా గుర్తింపబడిన పొడరము కలదు. కొన్ని వందల సంవత్సరముల నుండి ప్రపంచ ప్రజ్ఞ, నమ్మకగల యీ శుద్ధమైన, ఆధునిక పొడరము మీకు 'ఆస్ప్రో'లో లభించును

వానికి 'ఆస్ప్రో'ను ఇవ్వండి

అతడు మరల నిజముగా స్వస్థత పొందును

'ఆస్ప్రో'ను నమ్ముటకు నిదర్శనము

ప్రపంచమందంతటా లక్షలాది బాధ పడే ప్రజలు తప్పకుండా, సురక్షితముగా విముక్తి కలిగించుటకు ప్రతి రోజు వాడుతారు. సర్వుడా 'ఆస్ప్రో'లో గల యీ తురుగైన పొడరమును వాడుచున్నారు.

భారత దేశములో ఏకైక దివ్యౌషధము: ప్యారీ జీ కంపెనీ

సర్వీస్ కమిషన్ పరీక్షకు హయ్యర్ సెకండరీ అర్హత చాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యాన జరిగే పరీక్షలలో పాల్గొనేందుకు ప్రభుత్వంచేత గుర్తించబడిన హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో జరిగే "హయ్యర్ సెకండరీకోర్సు" పరీక్షల్లో కృతార్థులైతే చాలునని, మెట్రిక్యులేషన్ పరీక్షకు బదులుగా దీనిని భావింపగల మని నేడు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది.

జాతీయరక్షణ విద్యాభ్యాసానికి (నేషనల్ డిఫెన్సు అకాడమీ) 1960 డిసెంబరునెలలో జరిగే పరీక్షకు ఈ అర్హత చాలునని నేడు అధికారవార్త వెలువడింది.

ఈ పరీక్షకు దరఖాస్తులుపెట్టేగడువు ఆగస్టు 29 నుండి సెప్టెంబరు 12 వరకు పొడిగించబడినది.

ఢిల్లీలో 125 మంది అకాలీల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: ప్రధాని శ్రీ నెహ్రూ నివాసభవనం ముందు ప్రదర్శన జరుపదలచుకొన్న అకాలీలను 125 మందికి పైగా నేడు పోలీసులు అరెస్టు చేశారు. గురుద్వారా రికాబ్ గంజ్ దగ్గర తక్కిన చోట్ల ఈ అరెస్టులు చేయడమైంది.

గంటల పంచాంగం

కార్యనిర్వాహక సం॥ కాశ్యపస శు॥ ప్రతిపదము 1960 సం॥ ఆగస్టు 23 మంగళవారం మం॥ ప్రతిపదమ మ. 2-4 పుష్య పూర్తి వర్జ్యం మ. 1-52 ల 3-34 మ.
సూ॥ దినము ఆగస్టు 24 బుధవారం బు॥ దినము మ. 8-39 పుష్య ఉ. 6-38 వర్జ్యం మ. 2-6 ల 3-46 మ॥

ఆంధ్రపత్రిక
ఉపరిలేఖిని దినపత్రిక
ప్రతిరోజు ముద్రణము చేసి మరుసటి రోజు పొద్దున్నకు మీ చేతికందని
మీరాంధ్రము గతపత్రికలకు కెల్లన్ (మహాకారకము)
కార్యనిర్వాహక సం॥ కాశ్యపస శు॥ ప్రతిపదమ మంగళవారం

క్షామపరిస్థితులు

రాష్ట్రంలోని అనేక జిల్లాలనుంచి వస్తున్న వార్తలు ఆయా ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినట్లు, ప్రజలు ఆహారం, నీరు లేక అనేక అగచాట్లు పడుతున్నట్లు తెలియజేస్తున్నవి. విశాఖజిల్లా అంతటా క్షామ ప్రమాదం ఏర్పడి అనేక గ్రామాలనుంచి ప్రజలు బ్రతుకు తెరువు కోసం పట్టణాలకు వలస పోవడం జరుగుతున్నది. ఈ విపత్కర పరిస్థితికి కారణం అనావృష్టి. ఆగస్టు మాసాంతం లోపుగా కనీ అంగుళాలైనా వర్షం పడలేదంటే జిల్లాలో పైర్లు ఏవిధంగా వున్నదీ ఊహించవచ్చు. జిల్లా మొత్తం మీద వున్న ఐదువేల మేజర్, ఎనిమిది వందలు మైనర్ నీటిపనులలో ఒక్క నీటిచుక్క అయినా లేదు; మధ్యతరహముందు [illegible] బాటు బావులు [illegible] ఇంకుమించు నిరుపయోగము.

ఒక విశాఖజిల్లాలోనే కాదు; అనంతపురం, కడప, చిత్తూరు [illegible] జిల్లాలు, నెల్లూరు మొదలైన సెట్టిప్రాంతాల పరిస్థితికూడా ఇందుకు ఎంత మాత్రం భిన్నంగా లేదు. గత మూడేళ్లుగా సకాలంలో వర్షాలు లేనికారణంచేత, అనంతపురం జిల్లా పరిస్థితులు మరీ ఘోరంగా తయారైనవనీ, గ్రామాలలో ధాన్యం నిలవలే లేవనీ, కూలీ జనానికి పనిపాటలుగాని, పశువులకు గ్రాసంగాని లేవనీ, ముదురు పైర్లన్నీ ఎండిపోయినవనీ, ఆజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చిదంబరరెడ్డి హెచ్చరిక చేస్తున్నారు. జిల్లాలోని వివిధప్రాంతాలలోనూ వర్షపాటించిన చిత్తూరు కలెక్టర్ మున్న ప్రకటించిన అభిప్రాయాలు కూడా అక్కడి పరిస్థితులపై ఇదేవిధమైన హెచ్చరిక చేస్తున్నవి.

ఈ హెచ్చరికలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా గమనించినట్లుగాని, తగిన సహాయ కార్యక్రమాలకు వెంటనే ఉపక్రమిస్తున్నట్లుగాని కనిపించదు. విశాఖజిల్లా విషయంలో రెవిన్యూబోర్డు ఇంకా కలెక్టరు నివేదికకోసం నిరీక్షిస్తూనే వున్నది; ఈ నివేదికల కోసం ఎదురుచూడడమన్నది అనవసర కాలహరణగానికి అవకాశం ఇవ్వడమే తప్ప మరేమీ కాదు. రాష్ట్రంలో తాము పరిస్థితులు ఏర్పడనున్నవనే విషయాన్ని ప్రభుత్వం కొంత వరకు గ్రహించే రాష్ట్రంనుంచి ఆహారధాన్యాల ఎగుమతులను నిషేధించాలనే ఉద్దేశంతో కేంద్రం అనుమతిని అభ్యర్థించవలచినట్లు మాత్రమే తెలియవచ్చింది. ఆ అభ్యర్థన కేంద్రానికి పోయిందో లేదో, అందుకు కేంద్రం అనుమతిస్తుందో, లేదో చెప్పలేము.

ఏమైనప్పటికీ ప్రస్తుతం ఏర్పడిన అసాధారణస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే గట్టి చర్యలకు ఉపక్రమించని పక్షంలో, ముందు ముందు పరిస్థితులు మరీ ప్రమాదకరంగా పరిణమించక మానవు. ఎక్కడో దూరభారాన ధాన్యం నిలవ వుంచి, అవసరం వచ్చినప్పుడు దాన్ని క్షామప్రాంతాలకి తరలిస్తామంటే లాభం లేదు. సాధ్యమైనంతవరకు ప్రతిజిల్లా కేంద్రంలోను, దుర్భిక్షానికి గురి అయిన అన్నితాలూకా కేంద్రాలలోనూ కూడా తగినంతగా అన్నిరకాల ధాన్యాలు నిల్వచేసి, తగినన్ని చౌక డిపోలద్వారా సకాలంలో ప్రజలకు అవి అందేమార్గం ఆలోచించాలి. కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రం చేకూర్చే కరువు నివారణకార్యక్రమాలతోపాటు, ఆయాప్రాంతాలలో అతివృష్టి, అనావృష్టి బాధలు తొలగించే శాశ్వత సహాయ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టడం అత్యవసరం. ఇందుకు ప్రభుత్వం వెంటనే తగినశ్రద్ధ వహించి పని చేస్తుందని ఆశిస్తున్నాము.

హామర్స్డ్ చర్యలకు సమర్థన

(1 వ పేజీ తరువాయి)

పుంచవలసిన అవసర విజ్ఞప్తి చేశారు కూడా.

కాంగో షట్యూత్ర ప్రణాళిక

శ్రీ హామర్ షెల్డు అనంతరం కాంగో ఉపప్రధాని శ్రీ గిజెంజా ప్రసంగిస్తూ క్రింది షట్యూత్ర పథకాన్ని ప్రతిపాదించారు.

(1) కాంగో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సంస్థ కాంగో రిపబ్లిక్, కేంద్రప్రభుత్వం బహుకారంగా భద్రతామండలి తీర్మానాలకు పూర్తిగా అనుగుణంగా వ్యవస్థాత్మకసమితి తరఫున తీసుకోవాలి.

(2) [illegible] కాంగో కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియపరుచుతూ వుండాలి. సమితి కాంగో ప్రభుత్వమూ ఒక విధంగా పనిచేయ్యడానికి ఇది అవసరం.

(3) విదేశాలకు చెందిన సైనికులు కాంగో నుండి వెంటనే వెళ్లిపోవాలి. కాంగో కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియపరుచుతూ వుండాలి.

(4) కటాంగా అధికారుల చెప్పుచేతిలోవున్న బెల్జియనులందరి నుంచి అన్ని ఆయుధాలూ వసూలు చేసుకోవాలి.

(5) బెల్జియం, కామిసాస్టాపరాలతో సహా కాంగో అంతటినుంచి బెల్జియన్ దళాలను వెంటనే పంపివేయాలి.

(6) సమితి ప్రధాన కార్యదర్శిగా యిరిక్ కాస్టిలను నిర్వహించవలసి వున్నందున జటిల సమస్యలను పరిష్కరించవలసి వున్నందున ఆయనకు తటస్థదేశాల సలహాదారుల సంఘం మొకటి సహాయపడాలి. ఈసంఘం సభ్యులను భద్రతామండలి నియమించాలి.

శ్రీ హామర్ షెల్డు తన ప్రసంగంలో కటాంగా ప్రధాని శ్రీ శాంబేతో సమితి తరఫున చర్చలు కొనసాగించటానికి గల కారణాలను వివరించారు. కాంగో మంత్రివర్గం సహకారానికి ఉపప్రధాని, శ్రీ శాంబేతో తాను (హామర్ షెల్డు) ముచ్చటించవచ్చునేమో ఆలోచించవలసిందని కోరినాడని, అట్టిది అవసరమని అప్పుడు భావించబడిందని వివరించారు. భద్రతామండలి తీర్మానాలలో కటాంగాసమస్య గురించి స్పష్టంగా లేకపోయినందువల్ల శ్రీ శాంబేతో చర్చలు తప్పలేదన్నారు.

కటాంగాకు కాంగో సేనలు

తిరిగి లుముంబా హెచ్చరిక

విశ్వరాజ్యసమితి (న్యూయార్క్), ఆగస్టు 2: కాంగోలోని ఏప్రాంతానికైనా సేనలు పంపేందుకు కాంగో ప్రభుత్వానికి సమితి తన విమానాలను ఇవ్వాలని కాంగోప్రధాని లుముంబా శ్రీ హామర్ షెల్డుకు ప్రాసిన ఒకలేఖలో కోరారు. ఈ లేఖ నేడిక్కడ విడుదల చెయ్యబడింది. కటాంగా కు కాంగో తన సైన్యాలను పంపకుండా చేయడమే ఈ లేఖ అర్థమని అంటున్నారు.

నాజర్ సహాయం

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ కు, కటాంగా విముక్తికై కాంగోకు సహాయంగా సేనలు పంపవలసిందని కోరితే ఆయన తప్పక అంగీకరించగలడని తాను భావిస్తున్నానని శ్రీ లుముంబా కైరోనుంచి వెలువడే 'అల్ గమాల్' పత్రిక విలేఖరితో జరిపిన గోష్ఠిలో చెప్పారు.

కాంగో సమితులను భద్రతామండలి ఆమోదించక పోయినట్లయితే సమితి దళాలన్నీ కాంగోనుంచి వెళ్లిపోవాలని కోరగలనని, [illegible] రాజ్యాల సహాయాన్ని అర్థించగలనని కూడా ఆయన అన్నారు.

ఆఫ్రికా ఆర్థిక సంఘం షోంబే సూచన

ఎలిజబెత్ విల్లి, ఆగస్టు 21: కటాంగాకు సభ్యత్వంవుండగలఆఫ్రికా రాజ్యాల ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయవలెనని కటాంగా ప్రధాని శ్రీ శాంబే నేడిక్కడ ఒక గోష్ఠిలో సూచించారు.

ఇతర ఆఫ్రికన్ రాజ్యాలతోర్పరుగు అయిన బెల్జియంతోలేదు.

సకాలంలో వర్షాలు లేక ప్రజల చిక్కులు

కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలలో కూడా దుర్భిక్ష సూచనలు

నందిగామ, ఆగస్టు 20: కృష్ణాజిల్లా నందిగామ తాలూకా [illegible] పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కేశాల బుచ్చి రామకోటయ్యశ్రేష్ఠి ఇలా వ్రాస్తున్నారు:—

గత సంవత్సరము జూన్, జూలైనెలలనుండి సకాలంలో వర్షములు లేకపోవుట వేరుశనగ, పెసర, పునాస పెరులు నిరిమిగా వేయలేదు. ప్రతిరైతు 1-2 యకరములు మాత్రము పునాస పెరులు వేసినారు. వర్షము జాడాపు నెలలోజాలనుండి లేనందున ఆ కొద్దిపాటి పునాస పెరులు మండు టెండలకు మాడిపోయినవి. పొర్వులలో నీరు చాలినంత లేనందున పరిసాస చేయలేదు. ఎండలు చాలా తీక్షణముగా వున్నవి.

రైతులు గత రెండు సంవత్సరాలలో వర్షములు నిరిమిగా పడినందున ఈ సంవత్సరం కూడా అలాగే వుండునను కొని, తన భూములలో కంటనాటు, మొరకపల్లం పరిచేసుకొనుటకు, పొసలకు అడ్డుకట్టలుకట్టి సాగుచేసుకొనుటకు ఎన్నో వేల రూపాయలు ఖర్చుచేసి, అనేకవాగులు కారీరకముగాలు ఆర్థికముగను వ్యయపరచారు. ఇప్పుడు వర్షములు లేనందున నిరాశపొంది పలు బాధలకు లోనవుచున్నారు.

సకాలములో వర్షాలు లేనందున నిర్వదిన ఈ దుర్భిక్ష పరిస్థితులను ప్రభుత్వము వెంటనే గుర్తించి ఈ తాలూకాలో కరువుపనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

పల్నాడు తాలూకాలో పలసలు

జాచేపల్లి, ఆగస్టు 20: గుంటూరుజిల్లా సరకాల తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ బొగ్గవరపు చినవెంకటేశ్వర్లు గారు ఇలా వ్రాస్తున్నారు:—

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో వర్షాలులేక వేసిన పైర్లు మలమల మాడిపోతున్నవి. ఈసంవత్సరము మార్చి నెలలో బండిమేత 15-0-0 అమ్మినది. ఇప్పుడు అంత బండి 85-0-0 లు అమ్ముతున్నది. మేతదొరకటలేదు. కార్మికులు పనులులేక తిండి గింజలు కొనలేక బాధపడుతున్నారు.

ప్రజలు పెరిగిపోతున్న ధరలకు తిండి గింజలు కొనలేక కష్టపడుతున్నారు. పశువులు చూడలేక, చేపలో కబుళాలు పల్లపు ప్రాంతాలకు తూటాములై పడ్డకుంటున్నారు. ప్రభుత్వముకారు త్వరలో అన్నివిధాల సహకరించాలి. లేనిచో కరువు కాటకాలకు ప్రజలు గురికావలసి వస్తుంది."

నెల్లూరు జిల్లాలో అనావృష్టి

నెల్లూరు, ఆగస్టు 20: మాజీ-కాసన సభ్యులు శ్రీ జి. సి. కొండయ్య ఇలా వ్రాస్తున్నారు:— "నారుపేరి ఆదనకు వచ్చింది. పట్టుమని ఒక పదునైనవర్షం కురిసిన పాపానపోలేదు. కావున, చోరుగాలిచే పడమటిగాలికి నార్లు ఎండుతున్నాయి. చెరువులకు చుక్కయినా నీరు రాలేదు. అదను దాటిపోతుంది. ఎప్పుడో పడవలసిన పెట్టపైర్లు సహితం వర్షంలేక పడలేదు. పెన్నా డెల్టాక్రిందకూడా పరిస్థితి సంతృప్తికరంగాలేదు. యీపరిస్థితులు ఆకస్మికంగా యీ సంవత్సరం సంభవించిన అనావృష్టి యేమీకాదు.

మంగళగిరి ప్రాంతంలో

మంగళగిరి, ఆగస్టు 20: మంగళగిరి, పరిసర ప్రాంతములలో గత నెల రోజుల నుంచి సకాలములో వర్షాలులేవు మొరకభూములలో వేసిన వేరుశనగపంట పూర్తిగా దెబ్బతిన్నది. జీలము, వరి, పచ్చపెసర, కంది, జొన్న పంటలుకూడా దెబ్బతినే సూచనలు వున్నాయి. మాగాణి భూములలో వేసిన వరి వుత్పత్తి యీ సంవత్సరం తక్కువయ్యేటట్లు వున్నది.

మూడవ ప్రణాళికలో రాజస్థాన్‌కు రు 214 కోట్లు

జైపూర్, ఆగస్టు 21: తృతీయ పంచవర్ష ప్రణాళికలో రాజస్థాన్ వ్యయానికు రూ 3,14,81,00,000 లను కేటాయించడమైనది. రాజస్థాన్ రాష్ట్రం ప్రణాళికలకు ఉద్దేశించిన రు 45 కోట్లు తోడుకు రావు.

వివిధ రంగాలలో కావలసిన ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి: విద్యుచ్ఛక్తి రూ 45 కోట్లు, నీటిపారుదల రూ 80 కోట్లు, పంటల అభివృద్ధికి రూ 24 కోట్లు; వ్యవసాయానికి రూ 80 కోట్లు (అడవులు, ఇతర పంటల పొదుపులు ఇందులోనే కలిసి వుంటాయి), పరిశ్రమలు, గనులు రూ 12 కోట్లు, రహదారులకు రూ 18 కోట్లు.

సూరత్‌ఘర్ పద్ధతి వ్యవసాయ క్షేత్రాలు

ఆంధ్రలో రెండుచోట్ల స్థాపనకు ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20: సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం పద్ధతిపై దేశంలో మరికొన్ని యాంత్రిక క్షేత్రాలను నెలకొల్పే విషయాన్ని, యాంత్రిక వ్యవసాయ క్షేత్రాల విచారణ సంఘం నివేదికను పరిశీలించిన విమ్మట ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప నిన్న లోక్‌సభలో చెప్పారు.

రెండు మూడేళ్లలో ఈ సంఘం తన నివేదికను సమర్పించనున్నట్లు శ్రీ ఆర్. కె. గుప్తా ప్రశ్నకు సమాధానంగా ఉపమంత్రి చెప్పారు.

ఆంధ్ర, రాజస్థాన్, బీహార్ లతో సహా ఏడు రాష్ట్రాలలోను యాంత్రిక క్షేత్రాల స్థాపనను గురించిన ప్రతిపాదనలు అందాయని ఆయన తెలిపారు. ఈ విధమైన క్షేత్రాలను రాష్ట్రంలో రెండుచోట్ల ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందనీ, వీటినన్నిటినీ ఈ సంఘం పరిశీలిస్తున్నదనీ ఉపమంత్రి చెప్పారు.

సూరత్‌ఘర్ మూడిరి క్షేత్రాలకు నీటి వసతులు తదితర సదుపాయాలన్న 10 వేల నుంచి 80 వేల ఎకరాల భూమి కావలసి ఉంటుందన్నారు.

అభివృద్ధి పరిశీలన

ప్రత్యేక సంఘం ఏర్పాటు: శ్రీమన్నారాయణ్ సూచన

జైపూర్, ఆగస్టు 21: దేశంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధిని పరిశీలించే నిమిత్తం ఒక ప్రత్యేక నిర్మాణాత్మక సంఘాన్ని నియమించాలని ప్రణాళికా సంఘం నిర్ణయించింది," అని నేడిక్కడ సమావేశమైన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ ప్రణాళికాసంఘసభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

'తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో తన అవసరాలకు తగినన్ని నదుపాయాలు కలుగుతున్నాయనే భావం ప్రతి ప్రాంతానికి కలిగించటమే ప్రణాళిక సంఘ ప్రయత్నమంటా' అని శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

వివిధరాష్ట్రాల జనాభా వివరాలు, పంపదను సమకూర్చటంలో జాతి శక్తి సామర్థ్యాలు, జాతి అసమర్థత, వివిధ కార్యక్రమాలను నిర్వహించటంలో ఆయారాష్ట్రాల సామర్థ్యం వగైరాలను పరిశీలించి, ఒక సూత్రాన్ని నిర్ణయించాలని ప్రణాళికా సంఘం సంకల్పించింది. వివిధ రాష్ట్రాలలో తృతీయ ప్రణాళిక లేవిధంగా సాగుతున్నదో ఈ సూత్రం నిర్ణయిస్తుంది' అని శ్రీమన్నారాయణ్ ప్రకటించారు.

'ప్రాంతీయాభివృద్ధి దృష్ట్యా తృతీయ పంచవర్ష ప్రణాళిక సంతృప్తికరంగానే ఉంటుంది' అని తన ఆశాభావాన్ని శ్రీమన్నారాయణ్ వెల్లడించారు.

నిరుద్యోగ సమస్య, దాని నివారణ పాయాలగురించి పరిశీలించటానికి కొన్ని కీలక కార్యక్రమాలను ఈ సంవత్సరంలోనే ప్రణాళికాసంఘంనిర్వహిస్తుంది. ఇవన్నీ, అన్ని రాష్ట్రాలలోను మరో రెండు, మూడు, నెలల్లో ప్రారంభమౌతాయి' అనికూడా శ్రీ మన్నారాయణ్ ప్రకటించారు.

పరిపాలనకు అడ్డువస్తే ప్రతిఘటించక తప్పదు

ముఖ్యమంత్రి ప్రకటన: ఇలాంటి తుపాన్లు ఐదివరకెన్నో ఎదుర్కొన్నామని శ్రీ అల్లూరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 22: "చివరి నిముషంవరకు సమైక్యత కోసం కృషి చేస్తాను. పరిపాలనా నిర్వహణకు బాధ్యత వహించిన వ్యక్తిగా, సాక్షిగా పరిపాలన సాగడాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తులను వ్యతిరేకిస్తాను" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గత రాత్రి ఇక్కడ విలేకరులతో అన్నారు. "నా కాళ్ళ గ్రూపులేదు. నేను ఏ గ్రూపుకూ చెందను" అని కూడా అన్నారు.

కొన్ని సంవత్సరాలలో ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి, రాష్ట్ర కాంగ్రెసు పక్షానికిమధ్య అపూర్వమైన సమైక్యత కలదని, దానిని కొనసాగింపజేయడమే తన లక్ష్యమని కూడా ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లు శ్రీ కాకుళం, పశ్చిమగోదావరిజిల్లాలలో పర్యటించిన పిమ్మట హైదరాబాదు వెడుతూ నేటి రాత్రి ఇక్కడకు రాగానే భువనేశ్వరమైన స్వాగతమివ్వబడింది. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. సి.) చింతలపాటి ప్రసాదమూర్తిరాజు (ఎం. ఎల్. సి) మూడు రాష్ట్రాలు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి పరిశీలనకు పంపిన పరిష్కారమార్గాలు ఆమోదయోగ్యమైనవి కావని, వాటిని తిరస్కరించి, ఆ విషయమే మా ఆలోచనలో వున్నదని ఆయన అన్నారు.

ఎల్. సి) కూడా పాల్గొనారు. "పరిస్థితులు సవ్యంగా వున్నాయి" అని శ్రీ అల్లూరి ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు: ఇక్కడకు వచ్చినవారందరూ శ్రీ కాకుళంనుంచి కృష్ణాజిల్లాలవరకుగల ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో నే హెచ్చుమంది లేనుకు బలపరుస్తున్నారని కూడా చెప్పారు.

జిల్లాలవారీగా శ్రీకాకుళంజిల్లాలోని 20 మందిలోను 19 మంది, తూర్పుగోదావరిజిల్లాలోని 22 మందిలోను 21 మంది, పశ్చిమగోదావరి జిల్లాలోని 17 మంది లోను 12 మంది వీరిని బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల సభ్యులు వ్రాతమూలకంగా కూడా తాము వీరిని సమర్థిస్తున్నట్టు తెలియజేశారట కూడా.

పైలైబ్యాంకు మూసివేతకు దారితీసిన పరిస్థితులు

దర్యాప్తు జరపాలని కేరళ కాంగ్రెస్ తీర్మానం: నెహ్రూకు మొరార్జీకి దామోదరన్‌నాయర్ విజ్ఞప్తి

ఎర్నాకులం, ఆగస్టు 21: పాలై సెంట్రల్ బ్యాంకును మూసివేయించటానికి దారితీసిన పరిస్థితులను, శాస్త్రీయ ఆర్థిక వ్యవస్థపై ఆ మూసివేత ప్రభావాలనూ గురించి దర్యాప్తు జరిపించాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేడొక తీర్మానం చేసింది.

ఈ తీర్మానం చేయటానికి ముందు రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ టి. టి. భాస్కర్ ఈ బ్యాంకు వ్యవహారం గురించి తాము ఢిల్లీలో జరిపిన సంప్రతింపుల వైఫల్యాన్ని ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో వివరించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు దరిమిలాను పత్రికలవారితో మాట్లాడుతూ, బ్యాంకులు డబ్బు దాచుకొన్నవారి విషయంలోనే గాని, వేరే వ్యవహారి విషయంలోనూ కాంగ్రెసుకు ప్రమేయం లేదన్నారు.

'బ్యాంకును ఏదో విధంగా నడిచేటట్లు చేయాలి'

పార్లమెంటులో కేరళ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్ ఇవ్వాళే ఢిల్లీలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎవిధంగానైనా సరే పాలై బ్యాంకు నడిచేటట్లు చేయాలనీ, ప్రభుత్వహామీతో స్టేట్ బ్యాంకు పాలై బ్యాంకును నడిపేటట్లు చేస్తే బాగుంటుందనీ అన్నట్లు తెలిసింది.

ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి మాదాపోజరిగిన ఈ సమావేశంలో శ్రీ నాయర్, ఈ బ్యాంకు చరిత్రను వివరించి, కొన్ని అంశాలను పునరావరించి, అని ఆర్థికమంత్రి నిన్న లోక్‌సభలో చేసిన ప్రకటనలో లేవని చెప్పారట.

దరిమిలాను ప్రధాని ప్రసంగిస్తూ ఇప్పుడు యీ విషయమై ఆర్థికమంత్రిని సూటిగా మాడమనటం జాతీయం కాదనీ, శ్రీ నాయర్ చెప్పిన విషయాలన్నిటినీ ఆయన మనస్సులో వుంచుకొంటారనీ అన్నారట.

ఈ సమావేశం మూడవ ప్రణాళికను గురించి చర్చించటానికి జరిగింది. కాని నాయర్ పాలై బ్యాంకును గురించి తాము చెప్పవలసింది కొంత వున్నదని అన్నందున సభ్యులు ఆయనకు అందుకు అనుమతి ఇచ్చారు.

శంకర్ మంతనాలు

ఇదిట్లావుండగా నిన్న ఢిల్లీ వచ్చిన కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ఇవ్వాళే ప్రధానినీ, దేశీయాంగమంత్రినీ, ఆర్థికమంత్రినీ విడివిడిగా కలుసుకొని ఈ బ్యాంకు వ్యవహారంగురించి మాట్లాడారు.

ప్రస్తుతం ఢిల్లీలోవున్న ఆ బ్యాంకు ప్రతినిధులతోనూ, పార్లమెంటులోని కేరళ సభ్యులతోనూ కూడా శ్రీ శంకర్ మంతనాలు జరిపారు.

ఈ బ్యాంకు విషయంలో తాము ఎవరెవరితో మాట్లాడారో వారంతా చాలా సానుభూతి చూపారనీ, చేయగలిగిందంతా చేస్తామన్నారనీ శ్రీ శంకర్ ఈ సాయంత్రం పత్రికలవారితో అన్నారు.

బ్యాంకు ఆర్థిక సోదర సంస్థలలో ఆ బ్యాంకు డైరెక్టర్లు ఉదహరించే అంశాలకూ, రిజర్వుబ్యాంకు బల్లడించిన అంశాలకూ తేడా వున్నదనీ, ఆర్థికమంత్రితో తాము ముఖ్యంగా ఈ విషయమే మాట్లాడారనీ శ్రీ శంకర్ చెప్పారు.

లేఖలు

గర్భాలయపునర్నిర్మాణం పూర్తిగా శాస్త్రవిరుద్ధం

ఆర్యా, భద్రాద్రి శ్రీ రామాలయము పునరుద్ధరణ వార్తలు ఆంధ్రప్రజలలో ఆనందోత్సాహాలను కలిగించినవి. కాని తరువాతవస్తున్న వార్తలు నిరుత్సాహాన్ని కలిగించినవి. కారణమేమన దేవాదాయ శాఖమంత్రి తలపెట్టిన పునరుద్ధరణ కార్యక్రమము ప్రాచీన సాంప్రదాయం మరియు శాస్త్రములకు విరుద్ధంగాకుండా ప్రజలయొక్క భక్తి ప్రపత్తులకు దీటింపచేసేదిగా వుండునని భావించబడినది. కాని ఏకారణములవల్లనో అలాగాకుండా తద్విపరీతముగా శాస్త్ర సాంప్రదాయములను లెక్కచేయకుండా ప్రజలభావాలను, భవిష్యత్‌లో ఏర్పడే పరిణామాలను గమనించకుండా కార్యక్రమమును రూపొందించుటకు లోనగట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్లని వినికిడి వలన తెలియచున్నది. ఇది నిజమైనచో ఇంతకన్న శోచనీయమైన విషయం మరొకటి వుండదు.

ఇతర సాంప్రదాయములకన్న హిందూ సాంప్రదాయమునకు విశిష్టమైన ప్రత్యేకతలు వున్నాయి. హిందూ సాంప్రదాయములో అన్యజేరి యుండ ఆ ఘాయిత్యము లెన్నో జరిగినవి. అయినాకూడా నేటికీ హిందూ సాంప్రదాయము ఇంకనూ నిలచి వున్నది. అంటే అందుకు కారణము అన్య సాంప్రదాయములకన్న హిందూ సాంప్రదాయమునకు, శాస్త్రములకుగల విశిష్టతయేగదా! అన్యసాంప్రదాయములు మందిరి భౌతిక సంపత్తుకుమాత్రమే ప్రాధాన్యము ఇవ్వకుండా ఆధ్యాత్మికసంపత్తుకు ప్రాధాన్యమిచ్చుటలోనే హిందూ సాంప్రదాయ విశిష్టత విలసిల్లుచున్నది.

'మానవుడు చేయు ప్రతి కార్యము ఈశ్వరార్పణగా అని భగవద్గీత బోధించుచున్నది. తరతరాలుగా హిందువులు ఆధ్యాత్మికసంపత్తిపై అచంచల విశ్వాసము కలిగి జీవించుటకు అలవాటుపడ్డారు. భద్రాద్రి రామునికొక్క గర్భాలయాన్ని పడగొట్టి పునర్నిర్మించుట అంటే అది ప్రజలయొక్క ఆధ్యాత్మిక విశ్వాసాలపై గొడ్డలిపెట్టువంటిదే గదా! మంత్రిగారు తలపెట్టిన ఈ పునరుద్ధరణ కార్యక్రమమువలన ఆలయము యొక్క శోభ, యాత్రికులకు సౌకర్యాలమాట దేముడెరుగునాగాని ప్రజలకు పురాతనమైన ఈ ఆలయమునందు వుండే భక్తివిశ్వాసాలనుమాత్రము రగ్గించునట్టి యదార్థము. మంత్రి తలపెట్టిన పునరుద్ధరణ కార్యక్రమము ప్రశంసనీయమేగాని ప్రజల భక్తివిశ్వాసాలకు అది విరుద్ధముగాకుండా అనుకూలముగా వున్నట్లయిన ప్రజలు పూర్ణ ఆదరాభిమానాలను సంపూర్ణముగా లభించును. లేనిచో అది సర్వానర్థదాయక మగునని చెప్పవలెనా?

ఈ సందర్భములో ముఖ్యముగా రెండుప్రశ్నలు ఉదయిస్తున్నవి. గర్భాలయము ఇరుకుగావున్నది గనుక ఆలయమునకు శిల్పములేదు గనుక పడగొట్టి కొత్తదికడితే దానిని శిల్పసౌందర్యము పుట్టింపజేటట్టుచేస్తే తప్పేమి? ఈ సందర్భములో ఆయా క్షేత్రములయిన ప్రజలకుండే భక్తిప్రపత్తులు, ఆ క్షేత్రముల యొక్క ప్రాచీన విశిష్టత, శాస్త్ర సాంప్రదాయాలు మున్నగునవి విధిగా గమనించాలి. ప్రతిసంవత్సరము లక్షలాది యాత్రికులు అనేక వ్యయప్రయాసలకు గురియై గూడా భద్రాచలం వెడుతున్నారంటే అందుకు కారణము? శ్రీరాముని యందువుండే అచంచలమైన భక్తి విశ్వాసాలేగాని అందలి శిల్పసౌందర్యములు గావని తెలియడంలేదా? ఒకమ్యూజియంలో శిల్పసౌందర్యములను విగ్రహము చూచినప్పుడు ఆ శిల్పము యొక్క పనితనమునుచూసి మనము ఆశ్చర్యనిమగ్నులై మరుగు మేగాని ఆ బొమ్మను చూచి సాష్టాంగ ప్రణామము చేయ ముగదా? ఒక దేవాలయమునకు మనము వెళ్ళినప్పుడు అక్కడ మనము సాష్టాంగము పడుటకు కారణము మనకు ఆ మూర్తియందుగల భక్తి భావాలే నన్నుటకు సందేహమేమి? మూడు సంవత్సరముల క్రితము దాదాపు రెండు వందలముంది గోదావరి ప్రమాదములో మునిపోయినారన్న వార్త అనంతరమైనా అక్కడికిపోయే భక్తులసంఖ్య ఏమైనా తగ్గినదా? తిరుపతి వేంకటేశ్వరుని, భద్రాద్రిరాముని దర్శించుటకు ఎన్ని ఇక్కట్లైనాపడి ప్రజలు ఆ దివ్యమూర్తులను దర్శిస్తున్నారనడంలో ఆ మూర్తిస్వరూపాలలో వుండే అంతర్యాతిమైన శక్తి, భగవత్ప్రేరణేగదా?

ఇక రెండవ విషయం: ఆంధ్రదేశంలో ఎన్నో వేంకటేశ్వరుల విగ్రహాలు, రాముని విగ్రహాలు ఉన్నవి. కాని తిరుపతి, భద్రాద్రి మూర్తులకున్న ఆకర్షణ ఇతరత్రా మనము చూచుటలేదు. ఈ రెండు క్షేత్రాలలోని మూర్తులుస్వయంవ్యక్తములు. భద్రాద్రిరాముని ఆలయం రామదాసుకన్న ప్రాచీనమైనది— చుట్టూప్రాకారాలు సాంపుతోకట్టి సీ- అని రామదాసుగారు కీర్తించివున్నారు. రామదాసుగూడా సాహసించిన పనికి మనప్రభుత్వ అమాత్యులు పూనుకోవడం తగునా? ఎట్లాస్థిరముతేక, శ్రీరాముని యందు ఉండే భక్తిప్రపత్తులు క్షీణించగా అచేన హిందువులను, కాంగ్రెసు శేలపు గుడిలయి శ్రీరాముని కాపాడ్కారము పొంది, ఆంధ్రుల భవ్యదేవుడు వీరిలో అధిష్ఠించిన మహాతపస్వి, మునిమొక్క విగ్రహాన్ని నిర్మించవలసి వచ్చినప్పుడు కేవలం తిరుపతి గానుకుండా కాస్త్రము, ప్రజల భావనలకూడా ఆధారముగా ఏర్పాటు చేయాల్సివుండును. ఇల్లా విధిగా చూచినాకూడా గర్భాలయము యొక్క పునర్నిర్మాణము పూర్తిగా కూడదు పనియేయగును.

క

నాగార్జునసాగర్ నిర్మాణం విషయంలో తిరిగి గడ్కిల్ సంఘం తెస్తున్న కొత్త పేచీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: తాము ప్రతిపాదించిన సవరణలు ఆధారంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సరికొత్తఅంచనాలు త్వరలో తయారుచేయాలనీ, ప్రాజెక్టు అంచనాలను చాలావరకు తారుమారుచేసే డాము నమూనాలోని అనేక ప్రధానాంశాలు మార్పు చేయబడినందువల్ల ఇది చాలా ముఖ్యమనీ నాగార్జునసాగర్ ప్రాజెక్టుతాలూకు జలవిద్యుచ్ఛక్తి నిపుణులబృందం సిఫారసుచేసింది.

ఆఖరుదశలో 15 వేల క్యూసెక్కుల నీరు సరఫరా అయ్యేటట్లు, తొలి ఘట్టంలోనే నిర్మాణం పూర్తిఅయ్యేటట్లు ఎడమకాలువ నమూనాను రూపొందించాలనీ, ఈ 15 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించటానికి అనువుగా కట్టడపుపనులు జరిపించి, కాలువను మాత్రం 11 వేల క్యూసెక్కుల ప్రవాహానికి నిర్మించాలనీ, ప్రాజెక్టు అధికారులు చేసిన ప్రతిపాదనలను ఈ బృందం ఆమోదించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వ్యవహారాలను పరిశీలించిన జలవిద్యుచ్ఛక్తి నిపుణుల బృందం తమనివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

కృష్ణా జలాలపంపిణీ ఏర్పాట్లు, కరీనలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల పరిస్థితి, ప్రాజెక్టు నిర్మాణంలోని ప్రధాన అంశాలు. నిర్మాణ కార్యక్రమాలదశలు, ఖర్చులు, నీటివనరుల అభివృద్ధి, తదితర వ్యవసాయ విషయాలను పరిశీలించి ఈ బృందం తమ నివేదికను తయారుచేసింది.

పరిమితంగా ఉన్న ఆర్థిక తదితర సాధన సంపత్తిని పొదుపుగాను, సమర్థంగాను వినియోగించేటట్లు చేయటానికి జాతీయ అభివృద్ధిమండలి 1958 మేలో ఈ బృందాన్ని నియమించింది.

ఈ బృందానికి శ్రీ యస్.వి. గాడ్గిల్ నాయకుడు. కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం శాలూకు వరద వ్యవహారాల ఉన్నతాధికార సంఘం మాజీ సభ్యుడు శ్రీ బల్వంత్ సింగ్ నాగ్, బీహార్ మాజీ చీఫ్ ఇంజినీరు శ్రీ యం. సి. మాత్రానీ, పంజాబ్ మాజీవ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ సింగ్, ఇందులో సభ్యులుగా పని చేశారు. శ్రీ గాడ్గిల్ 1959 సెప్టెంబరులో తమ నాయకత్వాన్ని వదులుకోగా డాక్టర్ ఏ. యస్. ఖోస్లా నాయకుడుగా చేరారు.

ఈ బృందం చేసిన ప్రధాన సూచనలు ఇవి: 1. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నిమ్మట కృష్ణానదీ జలాల పంపిణీని తాత్కాలికంగా సవరించాలి. 2. కృష్ణ ఆయకట్టులో మూడుపంటలు ప్రయోజనం ఉంటుందని నమ్మకం ఉన్నప్పుడే అక్కడ ప్రాజెక్టులు మంజూరుచేయాలి.

3. నదియొక్క 520, 510 నీటిమట్టాల మధ్య రిజర్వాయరు జలాలను వినియోగించుకునేటట్లు ఎడమకాలువ పూర్తి సామర్థ్యం మట్టాన్ని 10 అడుగులు తగ్గించాలి. దీనివల్ల ఏడాదికి తగుమేర 42 వేల ఎకరాలు రెండవపంట పారుతుంది.

4. ఈ మార్పులకు అనుగుణంగా సాధ్యమైనంత త్వరలో ఒక సరిక్రొత్త ప్రాజెక్టును తయారుచేయాలి.

ప్రాజెక్టు అంచనాలను చాలావరకు తగ్గించగల జాతీయ నమూనాలో చాలా అంశాలు మార్పు చేయబడినందువల్ల ఇది చాలాముఖ్యం.

5. ఎడమకాలువ ఆఖరుదశలో 15 వేల క్యూసెక్కులనీరు సరఫరా చేసేటట్లు దానిని తొలిఘట్టంలోనే నిర్మించాలనీ, 15 వేల క్యూసెక్కులకు అనువుగా కట్టడపు పనులన్నీ తయారుచేయించి, కాలువనుమాత్రం 11 వేల క్యూసెక్కులనీరు పారేటట్లు నిర్మించాలనీ ప్రాజెక్టు అధికారులు చేసిన ప్రతిపాదన ఆమోదించాలి. (దీనిమూలంగా, నిటారా 850 వేల ఎకరాలు అదనంగా సాగు అవుతుంది).

6. తొలిఘట్టంలో 10 కోట్లవాట్టుల జల విద్యుచ్ఛక్తిని పెంపొందింపజేయటానికి ఏర్పాట్లు చేయాలి.

దీనికి అదనంగా రు 4 కోట్లు ఖర్చు అవుతుంది. ఎటూ అదనంగా రు. 70 లక్షలు ఆదాయం లభిస్తుంది.

7. అపురూపమైన భారీయంత్రాలను ముఖ్యంగా మట్టితవ్వే యంత్రాలను కొనేటప్పుడు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి. విడిభాగాలు దొరకనందువల్ల నిరుపయోగంగా పడిఉండే ఖరీదుగల యంత్రాలను పరిహరించటానికి తగుచర్యలు తీసుకోవాలి.

పార్టీరహిత ప్రజాస్వామ్య స్థాపనకు ఇదే అదను

జయప్రకాశ్ సలహా: అన్ని పార్టీలకు ఉమ్మడికార్యక్రమం అసాధ్యంకాదనివివరణ

హైదరాబాదు, ఆగస్టు 21: "జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తూన్న ఈ తరుణమే భారతదేశంలో పార్టీ రహిత ప్రజాస్వామ్య స్థాపనకు తగివున్నది. తమతమ పక్షాలకోసం విడిపోయిన ప్రజానీకమంతా ఏకమై దేశ పునర్నిర్మాణంలో సహకరించాలి" అని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు ప్రకటించారు.

పక్షరహిత ప్రజాస్వామ్య సమాజ నేపథ్యంలో ప్రశ్నలకు జవాబులు చెప్తూ శ్రీజయప్రకాశ్ ఇంకా ఇలాఅన్నారు: "దేశంలోని మహా మేధావులంతా విడిపోయారు. అంతా సంఘటితమై పనిచేయాల్సిన అవసరం ఉన్నది.

ప్రజలంతా ఏకం కావాల్సిన సమయంలోపక్షాలువారిని విడదీసున్నాయి. చివరి ఎన్నికలలోగా వివిధ పార్టీల ప్రణాళికలలోని సారాంశాన్ని తుదించి ఒక సమిష్టి కార్యక్రమాన్ని తయారు చేయటం అసాధ్యమేమీ కాదు."

'రాబోయే దేశవ్యాప్త ఎన్నికలలో తమ తమ పార్టీల ప్రచారంచేసే రాజకీయనాయకులను ఒక్కతాటిపైకి తీసుకరాబటం కష్టంకావచ్చు' అని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

తాను రాజకీయ పక్షాలను రద్దుచేయాలని అనటం లేదనీ, కానీ పక్షాలకు భిన్నంగా — వాటి అవసరం లేదని ప్రజలు గ్రహించే విధంగా — వేరొక ఏర్పాటు జరగాలి, అని అంటూ, శ్రీ జయప్రకాశ్ ఇది పరిణామశీలమైన కాలమని, పక్షరహిత ప్రజాస్వామ్యానికి పునాదులనుండి కృషి చేయాలని అన్నారు.

దీన్ని సాధించాలంటే తమ స్వపక్షపాతయోజనలకు శాసన సభ్యులు, స్వస్తి చెప్పాలి. శాసన సభానాయకుడు ఏ ఒక్క లేదా అన్నిపక్షాలనుండి తన మంత్రి వర్గాన్ని ఎన్నుకొనే స్వేచ్ఛను పొందాలి"అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్, సమావేశంలో స్పష్టం చేశారు.

పైనా విధానాన్ని గురించి మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ తాను వ్యక్తిగతంగా కమ్యూనిస్టులను ఎన్నుకొనవని చెల్లడించారు.

ఎన్నికలలో పోటీచేయదలచిన వారి అర్హతలు గురించి ప్రస్తావిస్తూ తాను కొన్ని మార్పులతో యంగోస్లావియా విధానాన్ని ఆమోదించగలనని శ్రీ జయప్రకాశ్ వ్యక్తం చేశారు.

హుబ్లి, ఆగస్టు 21: మైసూరు శాసన సభ కాంగ్రెసు పార్టీలో తీవ్ర భేదాభిప్రాయాలు కాని, చిన్నపార్టీలు కాని లేనిలేవని ముఖ్యమంత్రి శ్రీ జెట్టి నేడు పత్రికా విలేకరులకు తెల్పారు.

సామ్యవాద సమాజ నిర్మాణమే మనలక్ష్యం

తృతీయ ప్రణాళిక ముసాయిదాపై చర్చ ప్రారంభిస్తూ లోక్‌సభలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ సామ్యవాద సమాజాన్ని నిర్మించాలన్న భారత నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

మూడవ ప్రణాళిక ముసాయిదా సంగ్రహంపై లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ ప్రణాళికపట్ల ప్రభుత్వవైఖరి కరాఖండీగా ఉండనప్పటికీ, భారతజాతి నిర్దేశించుకున్న ఆదర్శాల విషయంలో మాత్రం ఖచ్చితమైన ఒక భావం ఉండవలసినదేనని ప్రధాని స్పష్టం చేశారు.

అంటే భారతదేశం త్వరితగతిమింగా లనీ, అభ్యున్నతి సాధించాలనీ, ప్రజల జీవన ప్రమాణాలను హెచ్చించాలనీ మనము ఆకాంక్షిస్తున్నామన్న మాట. భారతదేశంలో సామ్యవాద సమాజాన్ని నిర్మించదలచామని ఒక్కమాటలో చెప్పవచ్చు. ఆవిషయంలో మనము దృఢంగా ఉన్నాము. అందులో వివిధమైన అస్పష్టతగానీ లేదు.

సోషలిజం (సామ్యవాదం) అనే పదం గిట్టనివారిపై ఈభావాన్ని రుద్దగోరుతున్నానటం నా ఉద్దేశ్యంకాదు. బహువిధాలుగా వర్ణించుటానికి వీలున్న ఒక విషయాన్ని గురించి మనము లక్షిస్తున్నామనటం మాత్రం యదార్థం. సూలంగా ఈదేశంలో సామ్యవాదాన్ని గురించి మనము పనిచేస్తున్నాము, ఈ విషయంలో ఎలాంటి సందేహానికి తావు లేదు." అని శ్రీ నెహ్రూ వివరించేశారు.

ఈసామ్యవాద పదాన్ని గాని, భావాన్ని గాని, కేవలం ఆర్భాటంకోసం ఉపయోగిస్తున్నారని కొన్ని కొన్ని చోట్లఅంటున్నందువల్ల ఇట్లా స్పష్టం చేయటం అవసరమైనట్లు భావించానని ఆయన చెప్పారు. సామ్యవాద భావాన్ని ఎప్పటికప్పుడు త్రోసిపుచ్చటం జరుగుతున్నదన్న వాదాన్ని కూడా ఆయన ఖండించారు.

ఫలానా తరహా సామ్యవాదాన్ని గానీ లేదా ఫలానా సిద్ధాంత ప్రతిపాదితమైన సామ్యవాదాన్ని గానీ మనము అంటిపెట్టుకొనేదిలేదు. మనము లక్షించిన విషయాలను గురించి మనము అభివర్ణించుకుంటాము" అని ఆయన అన్నారు.

రేడియో సంగీత సంఘం సభ్యులు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఆలిండియా రేడియో దక్షిణప్రాంత సంగీత అర్హతా నిర్ణాయక సంఘానికి ఆరుగురు సభ్యుల పదవీకాలాన్ని మరొక సంవత్సరం పొడిగించారు. వీరు శ్రీయుతులు ఎస్. సుబ్రహ్మణ్య పిళ్ళై, ప్రొఫెసర్ సాంబమూర్తి, ఆర్. అనంతకృష్ణశర్మ, డాక్టర్ ఎస్. పినాకపాణి, టి. ఎస్. మహాలింగ అయ్యర్, కె. చంద్రశేఖరన్‌లు.

పంట కాల్వలద్వారా నీటిసప్లయి కొరత

నిడుబ్రోలు ప్రాంతంలో 60 వేల ఎకరాల పైర్లకు నష్టం

(స్వకీయ విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 20: శ్రీరంగపురం ఛానల్, దానికిందవున్న కాలువ బ్రాంచికాల్వలు, పొన్నూరు ఛానల్, గోపిచెర్వుఛానల్ కిందవున్న బాదాపు 60,000 ఎకరాల మాగాణి భూములకు నీటిసప్లయి సరిగాలేనందున పెద్దనష్టం సంభవిస్తున్నది. నాట్లుపడిన, నాట్లుపడనున్న పొలాలు వర్షాలులేక, పంటకాల్వలలో సరిగానీరురాక ఎండిపోయేస్థితిలో వున్నాయి. ఇది రైతులకు ఆర్థికంగా పెద్దనష్టాన్ని మాత్రమే కాక, పంటనే ఖర్చులను కూడా తెచ్చిపెడుతున్నది. ఇప్పటి పరిస్థితినిబట్టి ఫలసాయం తగ్గగలదని కొన్నివేల టన్నులవరకు ఉత్పత్తి తగ్గగలదని అంచనా వేస్తున్నారు.

ఈప్రాంతం రైతులకు ఇంతతీవ్రమైన పరిస్థితి ఎలా ఏర్పడిందని విచారించగా, ఈకాల్వలనుకట్టివేసి, బాపట్లతాలూకా దక్షిణ హద్దుల్లో తిమ్మసముద్రం సమీపంలో కొమ్మమూరుకాల్వ దిగువనున్న మిట్టభూములకు హెచ్చు నీటిని వదలడానికి ప్రయత్నించినందున ఈ పరిస్థితి సంభవించిందంటున్నారు. ఇలా మామూలుడు స్వయంగా సృష్టించుకొన్న నీటికరువుకుతోడు, గత రెండుసంవత్సరాలుగా దేవుడుకూడా వర్షాలు లేకుండా చేసి, రైతులను మరింతగా అగచాట్లు తెచ్చిపెట్టాడు.

దివితాలూకాలో ఇబ్బంది

పెదప్రోలు, ఆగస్టు 20: కృష్ణాజిల్లా దివి నియోజకవర్గం స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. భవానీశంకర్ ఇలా తెలియజేస్తున్నారు.

'దివితాలూకాలో నీటికొరత ఏర్పడి ఉంది. పైరులకు సరిగా నీరు అందటంలేదు. కొన్నిచోట్ల పైర్లు ఎండిపోతున్నాయి. ఆపకిట్టవచ్చే నీరున్నా కాలువలకు సరిగా వదలడంలేదు. కారణం తెలియదు. వర్షాలు లేకపోవడంవల్ల రైతులు అనేకబాధలకు గురిఅవుతున్నారు.

మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి లేదు

(1 వ పేజీ తరువాయి)

మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసుపక్షాన కార్యదర్శులు శ్రీ మంతెన వెంకట్రాజు, శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు గారలు ఖద్దరు, నూలుమాలలు సమర్పించారు. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, హైదరాబాద్ మేయరు శ్రీ పేద్ ప్రకాశ్ దుసాజ్, శ్రీ కె. వి. నరసింగరావు ప్రభృతులు కూడా నూలు మాలలు శ్రీ నాడార్‌కు సమర్పించారు.

శ్రీ నాడార్‌కు స్వాగత మిచ్చిన వారిలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పట్టాభి రామారావు, శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, కె. అచ్యుతరెడ్డి, శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభృతులు వున్నారు.

శ్రీ కామరాజ్ నాడార్ ప్రయాణం చేసిన విమానం వచ్చేటప్పటికి ఆకాశము మేఘావృతముగా వుంది. కొంచెం చినుకులు కూడా పడుతున్నాయి.

శ్రీ నాడార్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యతో కలిసి బేంపేటలోని ముఖ్య మంత్రి బస 'గ్రీన్ లాండ్స్' కు కారులో వెళ్లారు.

పత్రికలవారితో మాట్లాడుతూ సామరస్య సాధనకు ఉభయ వర్గాలు చెప్పేది వింటామనీ, రేపు మధ్యాహ్నం వెళ్లిపోతున్నామనీ చెప్పారు.

మదరాసు ముఖ్యమంత్రి శ్రీనాడార్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి. జి. రాజు, కార్యదర్శులు శ్రీ మంతెన వెంకట్రాజు, పి. వెంకటరావు ప్రభృతులతో సమాలోచనలు చేశారు.

ముఖ్యమంత్రి తాము వర్గాలకు అతీతముగానే వ్యవహరిస్తున్నామని, మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి వుండకూడదనీ ఇప్పుడిది అన్నివర్గాల వారికి ప్రాతినిధ్యముగానే వున్నదనీ తెలియజేసినట్లు తెలుస్తోంది.

చండీఘర్ రోడ్లు జలమయం

చండీఘర్, ఆగస్టు 21: నేడంతా ఇక్కడ కుండపోతగా వర్షం కురుస్తున్నందువల్ల చండీఘర్ రోడ్లు జలమయమైపోయాయి. పల్లపు ప్రాంతాలన్నిటికీ వరదలు ముంచెత్తాయి. రాజధాని నగరానికి, రాష్ట్రంలోని ప్రధానమైన కేంద్రాలకు మధ్య బస్సు రాకపోకలు నిలిచిపోయాయి.

పాటియాలాలో ఇల్లుకూలి వృద్ధస్త్రీ మృతి

పాటియాలా, ఆగస్టు 21:—పాటియాలాలో గత 24 గంటలుగా కురుస్తున్న జడివర్షం మూలంగా అనేక ఇళ్లు కూలిపోయాయనీ, ఒకచోట ఇల్లుకూలి ఒక వృద్ధురాలు మరణించటము, ఇద్దరుగాయపడటము జరిగిందనీ తెలియవచ్చింది.

"మాట్లాడే యంత్రం"

మాస్కో, ఆగస్టు 21: సోవియట్ ఇంజనీర్లు ఒక మాట్లాడే యంత్రం కనిపెట్టారు. ఇది అంధులకు అచ్చయిన విషయాలు చదివి పెట్టుతుంది. అక్షరాలఆకారాలను ఇది ధ్వని రూపంలో వినిపింపచేస్తుంది.

ఈ విషయం టాస్ నిన్న ప్రకటించింది.

పుస్తకాని ఒక పెట్టెలో వుంచుతారు. ఒక చిన్న ఇంజను సహాయంతో వాక్యాల వరుసలను మెల్లగా విడివిడిగా పరిశీలించే సాధనాల అమర్పు వుంటుంది. వెంటనే అక్షరం ఆకృతి ఎనిమిది విద్యుత్ నిరోధక సాధనాలపై నీడపడి పడుతుంది. అది పడగానే నిర్ణీతమైన ఒక సంకేతం వినిపిస్తుంది.

ఆశబ్దాలను దూర శ్రవణ సాధనం ద్వారా వినిపిస్తారు. ఆ ధ్వని సహాయంతో పాఠకుడు పుస్తకాన్ని చదువుతాడు. నిముషానికి 300-400 ధ్వనుల వరకు అంధుడు వినగలడు.

ఒరిస్సాలో వరదలు తగ్గుముఖం

సహాయ కార్యక్రమాలు ప్రారంభం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కటక్, ఆగస్టు 22:—ఒరిస్సాలో వరద దెబ్బతిన్న వివిధ ప్రాంతాలనుంచి నీరు తీసినందువల్ల ఆయా ప్రాంతాల్లోని గ్రామాలనుంచి సమాచారం సేకరించి సహాయ చర్యలు ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు రు 80 లక్షల ద్రవ్యాన్ని సమకూర్చటానికి నేడు ఆర్డినెన్సు జారీ కావచ్చునని భావిస్తున్నారు.

మరికొంత సహాయం కోసం రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అర్థిస్తున్నది.

ఢెంకనాల్ జిల్లాలో గోడఘర్, చిరూ, పార్‌బిల్లి, వరదదెబ్బకు తీవ్రంగా గురి అయినట్లు ప్రభుత్వ ప్రకటనలో ఉంది. పారబిల్లిలో 100, చీరూలో 80, గోడఘర్‌లో 60 ఇళ్లు నేలమట్టమైనాయి. సింగార్‌పల్, బోలేఘంటియనలి, మోహిన్‌ఘార్, ఖజారీ, కాకువా, పట్టోచనన్, పార్ధపాల్, కోరుదై, బురుబహాలాలో గ్రామాలు నూడా కట్టడిపడ్డాయి. ఈ గ్రామాల్లోని పరిపాలాల్లో ఇసుకమేటలు పేరినట్లు తెలుస్తున్నది.

జదీడా గ్రామ పంచాయతీకి చెందిన కడ్ పనుందా ప్రాజెక్టు 'బాగా దెబ్బ' తిన్నది.

బాలసూర్ జిల్లాలోని ముఖ్యమైన నదులన్నీ తీసినప్పటికీ, ధామనగర్, తిహారీ, చాండ్‌బలి, బసుదేవ్‌పూర్ పోలీస్ శాఖా ప్రాంతాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి.

మద్రాసు విద్యార్థులపై దౌర్జన్యం

ముగ్గురు పోలీసుల బర్తరఫ్

మద్రాసు, ఆగస్టు 19: పరశువాకంలో ఫిబ్రవరి 29 వ తేదీ రాత్రి కొంతమంది విద్యార్థులకు, పోలీసులకు జరిగిన సంఘర్షణ సందర్భంలో ముగ్గురు పోలీసు కానిస్టేబుల్స్‌ను ఉద్యోగములనుండి తొలగించారు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో ఒక ప్రకటనను ఇవాళ శాసన సభకు అందజేశారు.

ఆల్‌కీస్

కడుపులో కలిగే వాయువులను, అజీర్ణమును, కడుపు నొప్పులను శీఘ్రముగా నివారింపజేయుటకు ఆల్‌కీస్
15 నయా పైసలు మాత్రమే

GENERAL PHARMACEUTICALS PRIVATE LIMITED
Liberty Building, New Marine Lines, Bombay 1.

పనుచిగుళ్ల బాధ మరియు దంతక్షయముల నివారణగురించి ఆశ్చర్యకరమైన వార్తలు

భారతదేశ మంతటినుండి అయాచితంగా వచ్చుచున్న యోగ్యతాపత్రాలు

రూపక జూబులు ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క అమోఘమైన విలువను ఋజువు పరచుచున్నవి.

"నా పనుచిగుళ్లు మెత్తబడి వూదారంగుగా నుండెడివి

అని అతి హీనమైన తుదుకుమచేత నొప్పిగా నుండెడివి. నా కండ్లకూడా కడుపునిండుగుండెడివి. నేను అప్పట్లో ... టూత్‌పేస్టును వాడుచుండి. అప్పుడు నేను పోర్‌హాన్స్ బ్రహ్మ క్రమంగా పోర్‌హాన్స్ వాడుట ప్రారంభించితిని. నేను వెంటనే పూర్తిస్థితిని శక్తిని గ్రహించాను. నా పనుచిగుళ్లు బాగా బలముగా మంచి వారంధించినవి. గారపట్టక పసుపు రంగుగా నుండే నా కండ్లు సహజము లాగా పరిశుభ్రంగా మంచి వారంధించినవి. ఇప్పుడది గట్టిపడి దృఢంగా నున్నవి."

"నా పనుచిగుళ్లగురించి నేను ఎంతో బాధ పడుచుండే వాడను

అనేసమయంలోనున్న నా మిత్రులో నొకడు పోర్‌హాన్స్ టూత్‌పేస్టును వాడమని చెప్పెను. అప్పటివరకూ నా పనుచిగుళ్ల గురించి నేను ఎంతో వ్యసనపడుచు ఉండేవాడను. మాటమాటకుండే నేను బాధపడుచుండెని. పోర్‌హాన్స్‌ను సమాదరం రోజుకొకటి వాడినకతమున అతి కొద్ది కొద్ది బాధపడుటను గరిగించినది గ్రహించితిని. నే నిప్పుడు ఏ రైతు నివగుచు, సంతోషముతో, పనుచిగుళ్ల బాధ లేదు. నేను ఎల్లప్పుడూ పనుచిగుళ్ల ఆరోగ్యముకొరకు పోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడుచుండుట కొనుచున్నాను."

"నోటి దుర్వాసన వల్ల నేను వ్యసన పడితిని

నా నోట దుర్వాసనగా నుండెడిది మొదట నే నెరుగను. ఒక మిత్రుడు నాకు చెప్పినప్పుడు దానిగురించి నేను తుత్తిరించితిని. నే నెంతో సిగ్గుపడితిని. అప్పుడు నేను మా తండ్రిగారి వద్దకు వెళ్లితిని. కొన్నిరోజులు తుత్తిరించి, పనుచిగుళ్లు లోలా మెత్తబడియుండుటను అతడు కనిపెట్టెను. ఏమి కంగారుపడ కన్నట్లేడు. నాకు పోర్‌హాన్స్ టూత్‌పేస్టుప్రకారంగా వాడుచుండమని అతడు నాకు చెప్పెను అప్పుడు నేనెక్కడికిపోయినా నన్నుగురించి వారవదుచుండుటలేదు. నా పనుచిగుళ్లు కక్కుగాను గట్టగాను వున్నవి. నా కండ్లు మెరయుచున్నవి కూడాను, అని నేను కేరళలో చెప్పుచున్నాను."

(అసలైన కాబట్టి మా పైబ్బులో మన్నవి)



GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

B 35 TEL

వేదమూడవ శతాబ్దంలో, పర్షియ కొనారక్ దేవాలయమును నిర్మించి సమీపంలో, 1,200 మంది వేర్పరులైన పనివారలను దాదాపు పన్నెండు సంవత్సరముల కాలము వర్తించి అని చెప్పబడినది. ఏ యంత్రము లేక్కి కిర్మాణించిన అట్టి కట్టడమును నిర్మించుట ప్రపంచమందేవి కార్యాచరణమై వుండెను. భవన నిర్మాణ సామగ్రి అగత్యతయున్ను, నిర్మించే అనేకమంది పనివారలకు రోజు వారిగా కావలసిన వరకం వరకాయన్ను ధాలా హెచ్చుబట్టి ఇతర పరిశ్రమల పెంపు ప్రవేశించబడియుండవచ్చును.

మనుషవటవరెనే ఇప్పుడు కూడా 4.5 గొప్ప పరిశ్రమ మని పరుచుటవల్ల అనేక ఇతర పరిశ్రమల అభివృద్ధిని, కొత్త బాట సృష్టిని, పురికొల్పుచున్నది. పురికొల్పుచున్నది. పురియు అర్థిక స్థితిని హెచ్చించు చున్నది. తమ సంస్థయొక్క వరకనిధిత్రం కావలసిన వరకు గాను, పని వారలనుగాని పొందగలైనంత వరకూ మన దేశమునుండియే స్వీకరించుట స్టాండర్డ్ వేక్యూమ్

యొక్క స్థిరమైన నడతలైన వర్తనలైన వున్నదనీ 1959 లో భారతదేశమందు ఆవిధంగా కొన్నవరకు విలువ మొత్తం 848 లక్షల రూపాయలు, దీనిలో 389 లక్షల రూపాయలు మార్కెటింగ్ సంస్థ నిమిత్తమున్ను, 42 లక్షల రూపాయలు శుద్ధి చేసే పనుల నిమిత్తమున్ను వెచ్చింపబడినవి. 1955 మంచి 1959 వరకూ స్టాండర్డ్ వేక్యూమ్ యొక్క మూడు విధములైన వరకల నిమిత్తం కావలసిన అగత్యతల కోసం వెచ్చింపబడిన సొమ్ము మొత్తం 1,859 లక్షల రూపాయలు. భారత దేశమందు కొత్తగా నెలకొల్పబడిన ఉత్పత్తి శాలలో స్టాండర్డ్ అవరేషనవల్ల, అవ్‌షార్ట్ మరియు ఇతర పెట్రోలియమ్ వరకులకోసం ప్రమేయ, లేబెల్సున్ను, గేసొలీన్ డంపులు, అడ్డా టాంక్ ట్రక్కులు మరియు ఏర్‌క్రాఫ్టు రీఫ్యూయెలర్స్ కొత్తగా తయారగు చున్నవి.

స్టాండర్డ్-వేక్యూమ్ ఆయిల్ కంపెనీ: యు.ఎస్.ఎ. లో స్థాపింపబడినది, సత్యాలనాత్మకతల పరిమితము.

INSVOC-41/60-TM

భాషాసమస్య పరిష్కారానికి అస్సాంరాష్ట్ర విభజన

పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి కొండజాతుల సూచన

షిల్లాంగ్, ఆగస్టు 22: అస్సాంలో భాషా సమస్య పరిష్కారాన్ని గురించి శాసనసభా కాంగ్రెస్ కార్యవర్గము, కొండజాతుల మహాసభ నాయకులు, ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, నిన్న పార్లమెంటరీ ప్రతినిధి వర్గాన్ని కలుసుకున్నప్పుడు ఇద మిత్థంగా ఒక నిర్ణయాన్ని ప్రకటించలేకపోయారు. వీరంతా వేరు వేరు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మాజీ కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నాయకులుగా ఉన్న ఈ పార్లమెంటరీ బృందం నిన్న ఉదయం గవర్నర్‌ను కలుసుకొని రాష్ట్ర పరిస్థితిని గురించి సుదీర్ఘంగా చర్చించింది. వీరంతా ప్రధాన కార్యదర్శిగా, టోనీస్ ఇన్ స్పెక్టర్ జనరల్‌ను, లెఫ్టినెంట్ గవర్నర్ తాత్కాలికంగా ఉన్నతాధికారులను గూడా కలుసుకొని మాట్లాడారు.

శాసనసభా కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్ర విభజనకు తీవ్ర ప్రాతికూల్యం వ్యక్తం చేయగా, అస్సాంలోని స్వతంత్ర ప్రతిపత్తిగల వివిధ జిల్లాలను చేర్చి ఒక ప్రత్యేక కొండ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన నాయకులు వాదించారు.

ఆ విధంగాచేస్తే భాషా సమస్య పరిష్కారం అవుతుందని వారు పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ తమ ఇటీవలి పర్యటనలో సూచించిన ప్రకారం అందరికీ అంగీకార యోగ్యమైన ఒక సూత్రాన్ని రూపొందించవచ్చునని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

అల్ప సంఖ్యాక భాషా వర్గాలకు తమ విశిష్ట రక్షణలు కల్పించి అస్సామీని అధికారభాష చేయాలని ప్రజా సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఉద్దేశిస్తున్నారు.

కావలెను
సికింద్రాబాద్ నుండి త్వరలో వెలువడు తెలుగు దినపత్రిక "ఆంధ్రభూమి"కి ఆంధ్రప్రదేశమంతటనీ ఏజెంట్లు కావలెను. కమీషను అనుభవములకు వ్రాయండి.
జనరల్ మేనేజరు, "ఆంధ్రభూమి"
36, శరోజినీదేవిరోడ్,
సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

కడప స్టేషనందలి కాకాపోర వుల పోరశాలకు ఆవుపాలు, గేదె పాలు, 31-10-60 తేదీ నుండి ఒకయేడాది కాలము సరఫరా చేయుటకై సీలు చేసిన టెండర్లు యీ ప్రకటన ద్వారా కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణయించిన ఫారములో జాబులు చేయబడెను. సదరు టెండరు ఫారము 1 టికి రు. 5/- వంతున (అయిదు రూపాయలు మాత్రం) స్వయంగానైనా లేక మనియార్డరు ద్వారా మాత్రమే చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే పార్కుటౌన్, మద్రాసు-3. వారికి సొమ్ము చెల్లించుటకు గల కారణములు స్పష్టపరుస్తూ, చెల్లించి, పొందిన రసీదు, జాబులు చేసి యీ ఆఫీసునుండి, సదరు ఫారములు క్రింద వంతెక వారునుండిపొందవచ్చును.

3. టెండరు ఫారములు ఇతరులకు మార్చుటకు వీలుగాదు. ఈ ఫారములు 7-9-60 తేదీన మధ్యాహ్నం 3 గంటల తరువాతనుండి విక్రయింపబడవు.

4. ధరావత్తు సొమ్ము రు 150 చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి రొక్కముగా లేక మనియార్డరు మూలంగా 15-9-60 తేదీ మధ్య 3 గంటలకు మించక చెల్లించవలెను.

5. టెండర్లు 19-9-60 తేదీ మధ్య 3 గంటల లోగా జాబులు చేయవలెను. సదరు టెండర్ల వంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఒరిజినల్‌లో కలుపవలెను. లేక బ్యాంకు రెఫరెన్సు గాని లేక బ్యాంకు పత్రము సరఫరాగా చేయగల హామీతగలట్లు జమీనుపత్రము మరి కంట్రాక్టరుకైన ఆధారంగాని చూపవలెను.

6. తక్కువ టెండరు అంగీకరించుటకుగాని, లేక మరి ఏదైన టెండరు కానీ అంగీకరించుటకాధ్యతగానీ అడ్మినిస్ట్రేటరు వారు కలిగియరు. మరియు యే టెండరు కైన అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగానికల కారణములు కూడా తెలపరు. మరియు టెండరు భాగములుగా అంగీకరించుటకున్నూ, ఒకే అంశమునకు అనగా ఆవుపాలు గేదెపాలు పత్రము ఒకరికంటె ఎక్కువమందికి కంట్రాక్టర్లకు అప్పజెప్పుటకున్నూ అధికారము కలిగి యున్నారు.

కథా-నేపథ్య తెలిసిన సంపాదకులు పద్య పత్రికలు సేకరిస్తే పాఠకుల ప్రతిక్రియకు అప్పటికప్పుడే సొమ్ము చెల్లించే విధానాన్ని ఏర్పాటు చేయబడును. కానీ లేఖ పత్రికలో మూడు రెండు వంతులు.
మద్రాసు-8. 17-8-60.



రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవాలు నిన్న ఉదయంనుండి పట్టణం అన్ని ప్రాంతములలోను జయప్రదంగా జరిగాయి. ఉన్నత పాఠశాలలు మరి ప్రాథమిక విద్యాలయంవరకు అన్ని విద్యాసంస్థలలోను, ప్రభుత్వ, జిల్లా పరిషత్, పుర పాలక సంఘముల యాజమాన్యానున్న అన్ని కార్యాలయములలోను అయా సంస్థలకు చెందిన అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రముఖ వ్యాపార కేంద్రము లన్నిటిలోని, ప్రజాహిత, సాంస్కృతిక, బాలసంఘ కేంద్రములందుకూడ స్వాతంత్ర్య దినోత్సవం అత్యుత్సాహంతో జరిగింది.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు కెదురుగానున్న మైదానములో జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. ఎస్. మణిగారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పతాక వందనంచేసి, ప్రసంగించారు. ఈ ఉత్సవాన్ని తిలకించటానికి అధికార అనధికార ప్రముఖులు పౌరులనేకులు విచ్చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, శ్రీమతి కొండా పార్వతీదేవి గారలు స్వాతంత్ర్యదిన సందేశాన్ని వినిపించారు.

తరువాత లెంగెడబద్ద కృష్ణానదిలో జరిగిన జోటుప్రమాదంలో అత్యంత ధైర్య సాహసములు ప్రదర్శించి ముగ్గురు పిల్లల ప్రాణములు రక్షించిన శ్రీమతి గొట్టిముక్కల మట్టమ్మకు బంగారు పతకం బహూకరింపబడింది. బహూకరణ పత్రమును జాయింటు కలెక్టరు శ్రీ టి. లక్ష్మారెడ్డి చదివారు. శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్యచౌదరిగారు ప్రభుత్వం వారు నిర్వహించిన పాడు పుస్కీము అలో నిర్మాణించుకున్న వారి నిర్మాణాలు అధికంగా కనులు చేసినందులకు వారి నేలలకు ప్రశంసా సూచకంగా ఒక గిన్నె బహుమతి బహూకరించారు. గ్రామ సేవకులు శ్రీ యం. తులసి ఎం. వెంకటప్పయ్య, ఎం. పానకాలరెడ్డి, పరమాత్మని వెంకట నరసింహం, సుబ్బారావు రామస్వామిగారలు తమవిధి నిర్వహణలో చూపిన శ్రద్ధకు ప్రశంసా సూచకంగా చేతకర్ర (ఖరీదు రు-0-0) బహూకరింపబడింది. జనగణమన గీతాలాపనతో ఉదయం కార్యక్రమం సమాప్తమైనదనుకొనుచుండగా కొలందలు పోటీలతో ప్రారంభమైనవి. పట్టణంలో వివిధ విద్యాసంస్థల విద్యార్థి విద్యార్థినులు, పట్టణపౌరులు పుష్కలముల స్త్రీలుకూడ అనేకమంది ఉరకలు పోటీలలో పాల్గొన్నారు. ఈ తమలపాకులకు బహుమతులు పంచిపెట్టారు. మందుసామగ్రి పేలుడ్డతో వైభవంగా ఉత్సవ కార్యక్రమం సమాప్తమైనది.

తెనాలి

స్వాతంత్ర్య దినోత్సవాలు పలు ప్రాంతాలలో జరిగాయి. పురపాలక సంఘం కార్యాలయం, జిల్లా కో-అపరేటివ్ సెంట్రల్ బ్యాంకుపైన శ్రీ అలపాటి వెంకటరామయ్య (ఎం. ఎల్. సి.) గారు జండాప్రతిష్ఠ గావించారు. నగర అర్బన్ బ్యాంకు భవనంపైన అధ్యక్షులు శ్రీ గడ్డం చిదంబరయ్య జండా ప్రతిష్ఠ గావించారు. స్వరాజ్య టాకీసులో శ్రీ నన్నపనేని లింగారావు పిలలకు అన్నదానము గావించారు. శ్రద్ధానంద హరిజన కాలనీలో వెంకటి సూర్యనారాయణ కన్ను అనుపత్రిలో జండా ప్రతిష్ఠలు జరిగినవి. పాయంకాలం రంగారంగి కాపులో శ్రీ అలపాటి వెంకటరామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు పట్టాభి గోపాలకృష్ణయ్య రావిపాటి అంజనేయులు, మిక్కిలినేని భగవంతరావు మాట్లాడారు. ఆగస్టు నుంచి పిలలు స్వీకరణ సూచనలపద్ధ రేపాలి మున్సిపల్ చైర్మన్ శ్రీ అలపాటి వెంకటరామయ్య జండాప్రతిష్ఠ గావించిరి. బాలికా విద్యాలయంలో బాలి శంకర మూలి సత్యనారాయణ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. కాలేజీలో జండా వందనం జరిగినది.

(స్వ. వి.)

నరసాపురం

స్వాతంత్ర్య దినోత్సవాలు పట్టణంలో పలుచోట్ల వేడుకగా జరిగాయి. పెలలు ఉన్నత పాఠశాల ఆవరణలో అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఎస్. కె. మురళీధరరావు ధ్వజప్రతిష్ఠావన చేశారు. ఎస్. సి. కి. నరేశు సైనిక వందనమేశారు. బాలికల జాతీయగీతాలు పాడారు. శ్రీయుతులు ఎస్. కె. మురళీధరరావు, ప్రధానోపాధ్యాయుడు ఆర్. కాళ్ళకరామయ్య శ్రీ ప్రసంగించారు. సి. హెచ్. సత్యనారాయణ పాడారు. జ్యోతి గాంధీమహాత్ముని విగ్రహానికి పూలమాల వేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. రాత్రి విచిత్ర వేషములు, నృత్యప్రదర్శనలు, రాజీలు నవభారత సైనికశిక్షణదళంవారిచే "వీరపాండ్యకట్టబ్రహ్మన్న" బుర్రకథ చెప్పబడింది. కళాశాలవద్ద ప్రధాన అధ్యాపకుడు శ్రీ వంగూరి సుబ్బారావు పతాకావిష్కరణ చేశారు. శ్రీ ఎస్. కె. మురళీధరరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు వంగూరి సుబ్బారావు, అంజాల వెంకట్రాయుడు, కె. వి. సుబ్బారావు, శ్రీనివాసాచార్యులు, జి. శ్రీరామమూర్తి పలువురు విద్యార్థులు మాట్లాడారు. విద్యార్థులు సంగీత, నృత్య ప్రదర్శనలు "హరిశ్చంద్ర" నాటిక ప్రదర్శించారు. పి. ఎస్. కె. కళ్ళు ప్రముఖులు కొత్తపేటలో పెద్దాపురంనుండి వారి

శ్రీ పి. రామబ్రహ్మం జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యదర్శి శ్రీ ఆర్. సోమయాజులు ప్రసంగించారు. పట్టణ కాంగ్రెస్ భవనమువద్ద రాత్రి బహిరంగ సభ జరిగింది. రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. శేషావతారం సమర యోధులకు శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీ గామలింగాదళము "చర్మచిత్రకళా" ప్రదర్శనము ప్రదర్శించారు.

లక్ష్మణేశ్వరం మండలి కాంగ్రెసు కార్యాలయంవద్ద, ప్రాథమిక పాఠశాల ఆవరణలోను మండలి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భాగంటి సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

యలమంచిలి

అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయపతాకములు ఆయా ఉద్యోగస్తులచే ఎగురవేయబడెను. గ్రామములోగల అన్ని బాలబాలికల పాఠశాలలోని పిల్లల ఊరేగింపు మండలి కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ఆకెళ్ల శ్రీహరి నాయకత్వాన జరిగాయి. కాటూరి తవసిల్దారు ఉత్సవములో పాల్గొనారి. పంచాయతీబోర్డు ఆఫీసులో అధ్యక్షుడు శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ పతాకోత్సవము జరిగింది. బడిపిల్లలకు మిఠాయిలు విరివిగా పంచిపెట్టారు. కాటూరి కచేరీలో తహసీల్దారు పతాకమును ప్రతిష్ఠించారు. జిల్లాపరిషత్ హైస్కూలులోఉన్న కోపాధ్యాయుడు శ్రీ దూర్వాసులనాగేశ్వరరావు పతాకోత్సవము జరిపారు. ప్రాథమిక బాలబాలిక పాఠశాలలోను, జిల్లా పరిషత్ మాధ్యమిక బాలికా పాఠశాలలోను శ్రీ ఆకెళ్ల శ్రీహరి పతాకోత్సవం జరిపారు. స్థానిక రిక్రియేషన్ క్లబ్బులో కార్యదర్శి శ్రీ కోరుమిల్లి వీరభద్రరావు పతాకోత్సవం జరిపారు. సాయంత్రము శ్రీ వి. వి. యల్. నరసింహము అధ్యక్షతన బహిరంగసభ కూడా జరిగింది.

పిఠాపురం

గ్రామసేవాసంఘ కార్యాలయంవద్ద స్వాతంత్ర్య వార్షికోత్సవం స్థానిక కాపనపట్టులు శ్రీ పీతాటు తమ్మిరాజు అధ్యక్షతన జరిగినది. సంఘ కార్యదర్శి శ్రీ కె.వి. భద్రంస్వాగత మిచ్చారు. శ్రీ రాజానత్యనాయి రామజగపతి రాజు బహుద్దర్ వారు జండా ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు.

శ్రీ పడ్లమూరి లక్ష్మణస్వామి, అధ్యక్షులు శ్రీ తమ్మిరాజు, మాట్లాడారు.

కార్యదర్శి వందన సమర్పణ తరువాత అధ్యక్షులు శ్రీ పార్థసారథి మిఠాయి పంచారు.

కామవరపుకోట

ఉదయం జాతీయ పతాకము పంచాయితీ సమితి ఆఫీసువద్ద వి. డి. ఓ. శ్రీ జి. నిహాన్. రాధాకృష్ణ గారిచే ఎగురవేయబడినది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. పాయంకాలము ఏర్పాటు చేయబడినసభకు సమితి అధ్యక్షులు శ్రీ కాజారాఘవరాజు - సుబ్బరాజు అధ్యక్షత వహించారు. విందు ఏర్పాటు చేయబడినది.

అదోని

పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున బాలబాలికలుపురవీధులందు ప్రభాతఫేరి గావించారు.

మున్సిపల్ హైదానంలో జాతీయ జండా పతాకాన్ని రొనురవేశారు. పురపాలక కార్యాలయమునకు హెచ్. పి. నరసింహయ్య గారు పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయంపై ఆర్. డి. ఓ. శ్రీ జి. పశుపతిరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సాయంత్రం దేశభక్తుల ఛాయా-చిత్రములను అలంకరించిన రథమును వివిధ వాద్యములతో పట్టణ వీధులలో ఊరేగింపు గావించారు. తరువాత జరిగిన బహిరంగ సభకు హిందూమతపాఠశాల వారు అధ్యక్షత వహించారు. కార్యసభ్యులు శ్రీ టి. జి. తిమ్మయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యము వచ్చిన తరువాత మనోన్నతి సంకల్పము మేరకు రామరాజ్యముగా రూపొందించుటకు అన్ని రంగములలో అభివృద్ధి సాధించుటకు ప్రజలే పెట్టిన ప్రణాళికల అమలుకు గాను ప్రభుత్వానికి ప్రజలు అండగా పుండవలసిన అవసరాలను వివరించారు.

శ్రీ హెచ్. వెంకటేశ్వరరావు పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ కె. హనుమంతప్ప, తారణ్ణ మొదలగు వారు మాట్లాడారు.

కర్నూలు

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయములు; కళాశాలలు; పాఠశాలలు; మహాకాలాలు; జాతీయ పతాకాలతో అలంకరింపబడ్డాయి. పాఠశాల బాలబాలికలు రంగు రంగుల దుస్తులతో పురవీధులవెంట పూరేగింపులు జరిపారు. పోలీసు హైదానంలో జిల్లా కలెక్టరు పి. వి. నిడ్డయ్య జండా ప్రతిష్ఠ గావించారు. సాయంత్రం ఊరేగింపు జరిగింది. బహిరంగసభకు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. మహిళా కాంగ్రెసు సభ్యులు గాంధి పార్కులో మహాత్మగాంధీకి పూజలు జరిపినారు.

స్థానిక 'ఉషా' మహిళా కుట్టుపని కేంద్రంలో స్వాతంత్ర్య వార్షికోత్సవ జ్ఞాపకార్థమై జరిగిన కుట్టుపని పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను పంచిపెట్టారు. శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీమతి పి. వసుంధరాదేవి ప్రసంగించారు.

విశాఖపట్టణం "ఇండియన్ రెడ్‌క్రాసు సొసైటి" సభ్యులు ఇటీవల శ్రీ సుబ్రహ్మణ్యన్ ఢిల్లీనుంచి వచ్చినప్పుడు వారిని సత్కరించారు. జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి; జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీమతి కానోజీరావు సతి, మహాదేవన్ సతి, గంగాబాయి మొదలైనవారిని చిత్రంలో చూడవచ్చు.

భారతతాటస్థ్య విధానం విశిష్టత

అగ్రరాజ్యాల సహాయానికి విసులుబాటు: శ్రీ మీనన్ వివరణ

బొంబాయి, ఆగస్టు 20 : భారతదేశం అనుసరిస్తున్న తటస్థవిధానం విశిష్టమైన దనటానికి అగ్రరాజ్యవర్గాల ఉభయుల నుంచి మనదేశానికి లభిస్తున్న ఆర్థిక సహాయం ఒక్క చక్కటి దృష్టాంతమని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ చెప్పారు. భారతదేశంలాంటి బడుగుదేశాలకు సహాయంచేయటం తమ మంచికోసమేనన్న అంశాన్ని ఈ అగ్రరాజ్యాలు గుర్తించాయని ఆయన అన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న ఈ తటస్థ విధానాన్ని ప్రపంచంలోని అనేక దేశాలు నేడు అవలంబిస్తున్నాయని 'మన విదేశాంగ విధానము- ఇతర దేశాలపై దాని ఫలితాలు' అనే అంశంపై ఇక్కడ ఏర్పాటైన ఒక కాంగ్రెసు కార్యక్రమాల సమావేశంలో ప్రసంగిస్తూ రక్షణమంత్రి పేర్కొన్నారు.

భారతదేశం యొక్క విదేశాంగ విధానాన్ని గురించి ఆసియా-ఆఫ్రికా దేశాలలోఎక్కువ ఉత్కర్షకనిపిస్తుందన్నారు.

కాంగ్రెసు సంస్థలోగూడా భారతదేశంయొక్క కామన్వెల్త్ సంబంధాలను తప్పుగా అన్వయించు కోవటం జరుగుతున్నదంటూ, భారతదేశం కామన్వెల్త్‌లో ఉండాలా, లేక అందులో నుంచి వైదొలగాలా అనే అంశంపై విభిన్న అభిప్రాయాలు ఉన్నాయని శ్రీ మీనన్ తెలిపారు.

కామన్వెల్త్‌లో ఉంటూ ఉండటం బ్రిటన్‌యొక్క అధిపత్యానికి లోబడి ఉండటమేనన్న భావం తప్పు అన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ దేశం నిర్వహిస్తున్న పాత్ర నిష్పక్షపాతమైనదని శ్రీ కృష్ణమీనన్ వివరించారు. ఈ విధానాలలోనే భారత సైన్యాలను కొరియా, కాంగో లకు పంపటం జరిగిందన్నారు.

జాతీయ బిడ్డకా మార్గంలో ప్రాంతీయ, తదితర పంపకాలు అడ్డు రాకుండా భారతదేశంయొక్క బిడ్డకను కాపాడవలసినదిగా భారత విద్యార్థుల జాతీయయూనియన్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మీనన్ హెచ్చరించారు.

భారతదళానికి శ్రీ రఘురామయ్య వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : కాంగోలో సమితిదళాలలో చేరి పనిచేసేందుకై రక్షణ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న భారత సైనికులకు వీడ్కోలు యిచ్చారు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య భారత సైనికులకు వీడ్కోలు యిచ్చారు.

విప్లవ ప్రభుత్వాపదూత నిర్బంధం

లావోస్‌రాజు పక్షీపు సేన చర్య

వియంతియన్, ఆగస్టు 19: లావోస్ విప్లవ ప్రభుత్వపు కొత్తమంత్రివర్గానికి రాజు శ్రీ సవాంగ్ వత్తన ఆమోదం లభించటానికి లంబాంగ్ ప్రదేశం వెళ్ళిన ఒకదూతను అక్కడి సైనికాధికారి నిర్బంధంలో వుంచింది.

ఇందువల్ల కొత్త మంత్రివర్గం అనుకొన్నప్రకారం నిన్న పదవీస్వీకారం చేయటం జరగలేదు.

రాకుమారుడు పొనన్నభాను నిర్వర్చిన ఈ మంత్రివర్గాన్ని పార్లమెంటు ఆమోదించింది. అటువంటి రాజ ఆమోదంకూడా పొందేపుడ్డేళంతో ఒక దూతను ఆ నగరం నుండి లంబాంగ్ ప్రదేశానికి పంపించారు.

మంత్రివర్గానికి రాజు ఆమోదం విధిగా వుండాలన్న దేమీ లేదనీ, కాబోతే మంత్రివర్గ కార్యకలాపాలన్నీ సజావుగా జరిగితే బాగుంటుందని రాకుమారుడు తలిచారనీ మంత్రివర్గంలోనివారు అన్నారు.

కాశ్మీర్ కుట్ర కేసు

మీర్జా అఫ్‌జల్ బేగ్ వాఙ్మూలం

జమ్మూ, ఆగస్టు 20 : కాశ్మీరు రహస్యసంస్థ "యుద్ధ సంఘం" వారు ప్రేరణాత్మకమైన ప్రకటనలను మీర్జా అఫ్‌జల్ బేగ్, గులాం హస్సేన్ కాంత్, అలీషాల ఇండ్లనుండి ప్రకటించారన్న ఆరోపణ నిరాధారమైనదనీ, సర్వాధికారమనీ కాశ్మీరు కుట్రకేసు నిందితుడు మీర్జా అఫ్‌జల్ బేగ్ నేడు మాజిస్ట్రేటు కోర్టులో పేర్కొన్నారు. "టాంకులు, సాయుధ శకటాలూ, సాయుధ దళాలు నా ఇండ్లముందు కవాతు చేస్తూ మా ఆడవాళ్ళను భయప్రకంపితులను చేస్తూ ఉండేవి. 1958 ఆగస్టు 9 తరువాత మా ఇండ్లను ప్రతిరోజూ పోలీసులు, మిలిటరీవారూ సోదాచేస్తూ ఉండేవారు. ఆరోజులలో అనంతాంగ్ పట్టణం మొత్తాన్ని విపరీతమైన భయం ఆవహించింది. అనంతాంగ్‌లోని ఊరేగింపులపై కాల్పులుజరిగే రోజులవి ఆరోజులలో నేను కానీ, నా బంధువులు కానీ స్వేచ్ఛ అనుభవించటంలేదు. ఈ ప్రకటనలు ముద్రించేందుకు ఆడవాళ్లు తప్ప ముద్రించే అవకాశం ఉన్నవాళ్ళంతా నిర్బంధంలో ఉన్నారు. కాని ప్రకటనలు చూడటానికి అవకాశం దొరికింది. ఈ ప్రకటనలకు కారణమైన వార్తలను వ్యాపారులను కేరం అబ్దుల్లా, అలీషా మహమ్మద్ అమీన్‌సులాం కాయాం బానీలు పరభరాచేస్తూ ఉన్నారనటం కూడా సరికాదు. తదితర నిందితులు ఎవరూకూడా ఈ ప్రకటనలను ప్రచురించారని నేను అనుకోను వీరికి వీటితో ప్రత్యక్షసంబంధాలుకూడా లేవు. 1957లో మాయొక్క జనకార్య సంస్థ అమలులోకి వచ్చింది. ఈసంస్థ ఆదర్శాలను భారతదేశంలో సహా ప్రపంచమంతా ఆమోదించాయి. మీ కోర్టులో ప్రదర్శించబడిన ఇలాంటి ప్రకటనలను ప్రకటించటం మా సంస్థ ఆశయాలకి విరుద్ధం. నాకు తెలిసినంతవరకూలంకాంగ్రెస్ కాంత్ నివేశస్థానంనుండి ఈ ప్రకటనలు వెలువడినాయని నమ్మలేకుండా ఉన్నాను. అలాగే నీటికి కావలసిన సమాచారాన్ని బీగంఅబ్దుల్లా ప్రభృతులు ఇచ్చారనేదికూడా నేను నమ్మను— అయితే ఈ ప్రకటనలను ముద్రించిందీ ఖాకీ పోలీసులు అయితే—ముద్రించే అవకాశం వారికుంది—వారు చేసిన పనికి మేమేమి చేయగలం" అని మాజిస్ట్రేటుకోర్టులో వచ్చిన వివిధ ప్రశ్నలకు మీర్జా అఫ్‌జల్ బేగ్ సమాధానమిచ్చాడు.

ఆంధ్రభూమి
ఆంధ్ర రాజధాని నగరంనుంచి వెలువడనున్న
అసమాన తెలుగు దినపత్రిక
నిష్పాక్షికమైన వార్తలకు
నిర్భయమైన విమర్శలకు
పెట్టింది పేరుగా
ముక్కోటి ఆంధ్రుల
క్షేమ
సౌభాగ్యాలకు
కృషిచేసే దినపత్రిక
సంపాదకుడు:
పండితారాధ్యుల నాగేశ్వరరావు
ప్రచురణ తేదీకై నిరీక్షించండి

గ్రామాలలో వైద్య సౌకర్యాలకు మార్గం

ప్రణాళికాసంఘానికి నిపుణుల సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : ప్రణాళికా సంఘం నియమించిన ఆరోగ్య సంఘం గురువారంనాడు సమావేశమై తాను నియమించిన తొమ్మిది ఉపసంఘాల సిఫార్సులనూ పరిశీలించింది ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ ఎ. ఎస్. భోర్లా అధ్యక్షతన సమావేశం జరిపారు.

దేశంలోని డాక్టర్ల కొరత తగ్గించటం కొరకు అనుకున్న దానికన్నా ఎక్కువ వైద్య కళాశాలలను స్థాపించాలనీ, ప్రతి రాష్ట్రంలోనూ కనీసం ఒక కళాశాల నన్నా గ్రామీణ వాతావరణంలో నెలకొల్పాలనీ ఈ సమావేశం కాలు అభిప్రాయపడ్డారు.

గ్రామ ప్రాంతాలలో వైద్య సదుపాయాల అభివృద్ధికి గాను వైద్య విద్యలో లైసెన్సు కోర్సులను తిరిగి ప్రవేశపెట్టాలనే అభిప్రాయాన్ని ఈ సంఘం కాలు నిరాకరించారు.

డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలలో స్థిరపడటానికి ఇష్టపడని కారణాలను పరిశీలిస్తూ వీటిని తొలగించాలని ఈ సంఘం అభిప్రాయపడింది. విద్యావేత్తలు ఇచ్చేటప్పుడు గ్రామీణ ప్రాంతంలో రోగసంబంధ కాలం పని చేయగలరనే హామీని విద్యార్థులవద్దనుండి పుచ్చుకోవాలనే పద్ధతిని పునరుద్ధరించాలని ఈసంఘం ఈ సందర్భంలో సూచించింది.

వైద్యానికి సంబంధించిన ఇతరులకు శిక్షణ ఇవ్వటంలో కొత్తవర్గాలను ఏర్పాటుచేయాలనికూడా వీరు సూచించారు.

వైద్య పట్టభద్రులు పరిశోధనలుచేయటాన్ని ప్రోత్సహించటం కొరకు మిలతుల రూపాయలనుకేటాయించి కనీసం 350 మందికి పరిశోధనవేతనాలు ఇవ్వాలని ఈసంఘం సూచించింది.

ఔషధ తయారీలో పనిచేసేవారి కొరతనుకూడా గుర్తించి యీ సంఘం వారికొరకు ప్రస్తుతం ఉన్న 15 శిక్షణ కేంద్రాలలోనూ ప్రత్యేక కాలాలు ఏర్పాటు చేయాలని సూచించింది.

కేంద్ర ఔషధ పరిశోధనా సంస్థ నొకదానిని నెలకొల్పాలని కూడా ఈ సంఘం అభిప్రాయ పడింది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

Printed and Published for Magnum Ad. Agency (India) Ltd., by [illegible]